తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఒంటరి ఏనుగు హల్‌చల్



పలమనేరు, జులై 3 ప్రభాతవార్త:
పలమనేరు జగమర్ల క్రాస్ వద్ద గురువారం సాయంత్రం ఓ ఒంటరి ఏనుగు హాల్‌చల్ చేసింది. సుమారు 20 నిముషాల పాటు ఒంటరి ఏనుగు జగమర్ల క్రాస్ వద్ద వుండి రోడ్డు ప్రక్కన వున్న ఫలాలు తింటూ గడిపింది. ఈ దృశ్యం చూసిన వాహనదారులు, స్థానిక ప్రజలు ఆందోళన చెందారు. అయితే ఒంటరి ఏనుగు ఎవరి జోలికి వెళ్ళకుండా అక్కడే వుండి ఫలాలు తింటూ గడిపింది. ప్రస్తుతం సైతం జగమర్ల క్రాస్ పరిసరాల్లో ఒంటరి ఏనుగు వుండటంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఈ విషయం తెలియడంతో అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని ఒంటరి ఏనుగును అడవి మధ్య భాగంలో తీసుకెళ్ళి వదలి పెట్టడానికి ప్రయత్నాలు ప్రారంభించారు.

కన్నుల పండువగా

## 'పార్వేట ఉత్సవం'

### శ్రీవారిమెట్టు వద్ద పోటెత్తిన భక్తజనం



చంద్రగిరి, జూలై 3 ప్రభాతవార్త:
శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామివారి పార్వేట ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి పార్వేట ఉత్సవం శ్రీవారిమెట్టు మార్గంలోని పార్వేట మండపం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 11 గంటలకు ఆలయం నుండి స్వామివారి ఉత్సవమూర్తిని ఊరేగింపుగా శ్రీవారిమెట్టు వద్ద గల పార్వేట మండపానికి వేంచేపు చేశారు. పోటెత్తిన భక్తజనసందోహం ఎదుట మండపంలో శ్రీనివాసుడికి క్షేమతలిగ నివేదన గావించి పార్వేట ఉత్సవం నిర్వహించారు. తదుపరి దుష్టశిక్షణ కొరకు స్వామి వారు మూడుసార్లు బళ్ళెంను ప్రయోగించారు. అనంతరం ఆస్థానం జరిపించి సాయంత్రం స్వామి వారి ఉత్సవమూర్తిని ఆలయానికి చేర్చారు. పార్వేట ఉత్సవాన్ని పురస్కరించుకుని టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులుభక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాల స్వామి వారి భజనలు, కోలాటాలతో భక్తులను అల రించారు. కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాథ్, విజిలెన్స్ ఆలయ ప్రధాన అర్చకులు బాలాజి రంగాచార్యులు, సూపరింటెండెంట్స్ రమేష్‌బాబు, రాజ్ కుమార్, టెంపుల్ ఇన్స్‌స్పెక్టర్ మునికుమార్, ఆర్జితంఇన్‌స్పెక్టర్ ధనశేఖర్‌లు పాల్గొన్నారు.

# మామిడి రైతులకు సమస్యలేకుండా కార్యాచరణ

- సిఎం చంద్రబాబునాయుడు
- పరిశ్రమలు మామిడి కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలి

రెచ్చగొట్టే వారి మాయలో పడొద్దు !! - అదనపు ధర ఇచ్చిన ప్రభుత్వానికి రైతుల కృతజ్ఞతలు !!

- ఉమ్మడి జిల్లా మామిడి రైతులు.. పల్ప్ పరిశ్రమలతో సమావేశం !!



.సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, హాజరైన ఉమ్మడి జిల్లా మామిడి రైతులు, పరిశ్రమల ప్రతినిధులు

శాంతిపురం, జులై 3 ప్రభాతవార్త
మామిడి రైతులకు భవిష్యత్తులో సమస్య లేకుండా తగు కార్యాచరణ రూపొందిస్తామని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం శివపురం వద్ద తన నివాసంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ ్ప పరిశ్రమల ప్రతినిధులు, ప్రాసెనింగ్ యూనిట్లతో సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి తక్షణం మామిడి కొనుగోలు చేసి పరిశ్రమలు రైతుల్ని ఆదుకోవాలని సిఎం ఆదేశించారు. పల్ప్ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కాగా ఆర్డర్లు లేవని, నిల్వ చేసే స్థలాలు లేవని పల్ప్ పరిశ్రమలు మామిడి కొనుగోలు చేయడం లేదని రైతులు సిఎంకు వివరించారు. కొన్ని చోట్ల అన్ లోడింగ్ కోసం మూడు నాలుగు రోజులు పడుతున్నట్లు పేర్కొన్నారు. దీనిపై సిఎం స్పందించి తక్షణం కొనుగోళ్లకు ఆదేశించారు. కాగా ఆఫ్రికన్, పాక్ వంటి దేశాల్లో దిగుమతి సుంకాలు లేవని, యూరోపియన్ దేశాల్లో దిగుమతి సు ంకాలు అధికంగా ఉన్నాయని ఆయా దేశాలను ఒప్పించేలా కేంద్రంతో మాట్లాడాలని పరిశ్రమలు, ఎగుమతిదారులు సిఎంను కోరారు. జీఎస్టీని 5శాతానికి తగ్గించాలన్నారు. దీనిపై స్పందించిన సిఎం ఇప్పటికే జీఎస్టీ తగ్గింపుపై కేంద్రానికి లేఖ రాశామన్నారు. మరోమారు మాట్లాడతానన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు సిఎంను కోరారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని సిఎం పేర్కొన్నారు.

**రెచ్చగొట్టే వారి మాయలో పడొద్దు :**

మామిడి రైతులను కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాయలో రైతులు పడవద్దని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతులు మామిడి పంట సాగులో అత్యుత్తమ విధానాలు అవలంబిం చాలన్నారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం ముందుకుసాగు తోందన్నారు. రైతులు ఎరువులు, పురుగుల మందుల వాడకాలు తగ్గించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా టెస్టింగ్, ట్రేసింగ్, సర్టిఫికేషన్ వచ్చిందన్నారు. మన ఉత్పత్తులు విక్రయించడాల ంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని సిఎం స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలు వారి సామర్థ్యానికి తగ్గట్లుగా రైతులనుంచి మామిడి కొనుగోలు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. రైతులకు 8రూ.ల ధర చెల్లించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 30 మామిడి ప్రాసెస్ యూనిట్లు పనిచేస్తున్నాయన్నారు. వారి కెపాసిటీ 7వేల మెట్రిక్ టన్నులు కాగా 6500 మెట్రిక్ టన్నులు సేకరించడం జరగుతోందన్నారు. ఇప్పటిదాకా 1.12 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు చేయడం జరిగి ందని ఇంకా 1.70లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉత్పత్తి వస్తుందని సిఎంకు వివరించారు. సమావేశంలో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, రాష్ట్ర ఉద్యానవన శాఖ కమీషనర్ శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, హారీకల్చర్ డిడి మధుసూధనరెడ్డి, నేతలు విశ ్వనాథనాయుడు, జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, మణి, రమేష్, బాలు, గోపాల్, రైతులు పాల్గొన్నారు.

## తిరుమల మెుదటి ఘాట్ పక్కన ఏనుగుల సంచారం

### భయాందోళనలో భక్తులు

తిరుమల జూలై 3 ప్రభాతవార్త
తిరుపతి నుంచి తిరుమల వెళ్లే ఘాట్ రోడ్డు మార్గంలో రోడ్డు పక్కన ఏనుగులు సంచరించడంతో భక్తులు, వాహనదారులు భయాందోళనలకు గురి అయ్యారు .గురువారం రాత్రి తిరుమల మొదటి ఘాట్ రోడ్డు ఏడవ మైలు వద్ద రోడ్డు పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలో నుంచి వచ్చిన ఏనుగులు ఘాట్రోడ్డుకు కూతవేటు దూరంలో కనిపించడంతో ఒక్కసారిగా ప్రయాణికులు భయాందోళనలకు గురి అయ్యారు. దీంతో వాహనదారులు పలువురు ఏనుగులపై టార్చిలైట్లు వేస్తూ, శబ్దాలు చేస్తూ ఏనుగులను దారి మళ్లించే ప్రయత్నం చేశారు .అయినా ఏనుగులు అక్కడ నుంచి కదలలేదు. ఏనుగులు ఘాట్ రోడ్డు పక్కనే కనిపించడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ అధికారులు స్పందించాల్సి ఉంది.

ఎన్‌ఐఐఎంహెచ్‌తో

## వేదిక్ వర్సిటి ఒప్పందం



తిరుపతి, విద్య జూలై 3 ప్రభాత వార్త
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ (ఎన్ఐఐఎంహెచ్)తో ఆయుర్వేద విజ్ఞానంపై ఎస్వీ వేదిక్ వర్సిటీ ఎంఓయూ కుదుర్చుకుంది. ఈ మేరకు వర్సిటీలో వీసీ రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ భాస్కరుడు, ఎన్ఐఐ ఎంహెచ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గోలి పెంచల ప్రసాద్ ఒప్పందపు పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇరువురి ఒప్పందం ద్వారా వేద జ్ఞానాన్ని ఆయుర్వేద, వారసత్వ పరిశోధనలతో సమన్వయం చేయడం, ప్రధాన వృక్షాలు, లోహాలు, ఖనిజాలు, జంతు ఉత్పత్తులు, ఇతర పూజా సామగ్రి వంటి స్థానిక సంప్రదాయాలను డాక్యుమెంట్ చేయడం, వైదిక గ్రంథాల్లో ఉన్న మూలలను శోధించి శాస్త్రీయతను నిరూపణ చేయటం, అష్టాదశ సంస్కారాలపై ప్రభావవంతమైన విద్యా వనరులను రూపొందించడం, ఆయుర్వేదంతో పాటు ఇతర అనుబంధ విషయాలలోని తాళపత్రాల వివరణాత్మక జాబితా సిద్ధం చేయడం, నామకరణం, అన్నప్రాశన, ఉపనయన వంటి సంస్కారాలపై మల్టీమీడియా కంటెంట్ అభివృద్ధి చేయడం, నక్షత్ర వనం, నవగ్రహ వనం మొదలైన ఆయుర్వేద మూలికావనాల నిర్వహణ, దానివలన కలిగే ఆరోగ్యపరమైన ప్రభావాలపై సంయుక్త పరిశోధన వంటి కీలక అంశాలపై సహాయ సహకారాలు అందిపుచ్చుకోవాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధన డైరెక్టర్ డాక్టర్ రాధే శ్యామ్, డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

గణనాథుని సేవలో

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి



కాణిపాకం, జూలై 3 ప్రభాతవార్త:
సు ప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.అంజరయ కుటుంబసమేతంగా శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నా రు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ డిప్యూటీ ఈఓ కె.సాగర్ బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వ చనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనం తరం వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, ఐరాల

## ఏ పొలమైతే మాకేమి? అక్రమణే మా లక్ష్యం



దారికడ్డంగా గోడ కడుతున్న దృశ్యం

### ఆలయ పూజారి: అక్రమణల్లో అగ్రగామి

**శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలంలో ఎక్కడ చూసినా ఆక్రమణల పర్వంతో సామాన్య ప్రజలు భయభ్రాంతులౌతున్నారు. ఓ వైపు మట్టి మాఫీయా, మరో వైపు ఇసుక మాపీయా,మరో వైపు ఆక్రమణల మాఫీయాలు రెచ్చిపోతున్నారు. తమ పలుకుబడిని ఉపయోగించి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఈనేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో భగవంతుని సన్నిధిలో పూజలు చేస్తూ పూజింపబడే పూజారి కొన్నది కొంత అయితే గోపోరంబోకును కూడా వదలని వైనం వెలుగు చూసింది.**

తొట్టంబేడు,జూలై 3 ప్రభాతవార్త
తొట్టంబేడు మండలం రామాలింగాపురం శ్రీకాళహస్తికి సమీపంలో ఉంది. ఇక్కడ పిలక్షమ్మ పేరుతో ఉన్న సర్వే నెంబర్ 337లో 5.42 ఎకరాల పొలాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే భగవంతుని సన్నిధిలో పూజలు చేసే అర్చకులు కొనుగోలు చేసారు. అయితే పట్టాదారులు అమ్మారు. పూజారి కొన్నారు, మంచిదే. అయితే కొనుగోలు చేసింది కొంతైతే ఆక్రమణ మరికొంతగా మారింది. నోరు లేని జీవాలకు సంబంధించిన గోపోరంబోకు భూములను కూడా ఆక్రమించుకోవటం చర్చనీయాంశంగా మారింది. పూజారి కొనుగోలు చేసిన పొలంతో పాటు సర్వే నెంబర్ 221-1లో 10.48 ఎకరాల భూమిలో సుమారు 4 ఎకరాలు ఆక్రమించుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గోనత్తం గ్రామానికి సంబంధించి నోరులేని పశువులకు మేత పొలంగా ఉంది. దానిని ఆక్రమించటంతో పశువులకు మేత కరువైంది. అంతేకాక 40 సంవత్సరాలుగా గ్రామానికి వచ్చే 30 అడుగుల దారిని ఆక్రమించుకున్నారని గ్రామస్థులు తెలిపారు. నడవటానికి దారి లేక తల్లడిల్లుతుంటే ఆక్రమణ దారులు ఎంచక్కా కంచె వేసుకొని అనుమతుల్లేని కట్టడాలను కడుతున్నట్లు గ్రామస్థులు ఆరోపించారు. గ్రామస్తులు నిలదీయగా 'తనకు రాజకీయ పలుకుబడి ఉందంటూ బెదిరిస్తున్నారని వాపోతున్నారు. రెవెన్యూ అధికారుల దృష్టికి తెచ్చినా అర్చకుని పలుకుబడికి భయపడి పట్టించుకోవటం లేదని వాపోతున్నారు.

## జిల్లా అభివృద్ధిపై కలెక్టర్‌తో విజయానంద్ దిశానిర్దేశం



తిరుపతి కలెక్టరేట్, జూలై 03 ప్రభాతవార్త ః
ఏపీ సచివాలయంలోని నుంచి పీ4 పాజిటివ్ పర్సెప్షన్, అన్యువల్ క్రెడిట్ లైవ్ హుడ్ యాక్షన్ ప్లాన్ అండ్ మైక్రో క్రెడిట్ ప్లాన్, ఫేషియల్ రికైసేషన్, రిలయన్స్ సీబీజీ ప్రాజెక్టు ల్యాండ్ అక్విజేషన్ సోలార్ ప్రాజెక్టు, మూన్సేన్ ప్రిపరేషన్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్‌లలో కమిషనర్లు అందరూ వెళ్ళి మున్సిపల్ పరిధిలో పరిశీలించాలని పారిశుధ్యం ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే నగర పాలక సంస్థలలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని కార్పొరేషన్లు తనిఖీ చేస్తామని పారిశుధ్యం ప్రజలకు అవగాహనా కల్పిస్తామని అలాగే నగర పాలక సంస్థలలో పర్యటించి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పంచాయితీ అధికారిణి సుశీలా దేవి, సీపీవో వెంకటేశ్వర్లు, డీఆర్ డీఏ పీడీ శోభన్ బాబు, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారి, లీడ్ బ్యాంకు మేనేజర్ రవికుమార్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్మాలో 'జెర్రి' .. విద్యార్థులకు అస్వస్థత

### ఆసుపత్రి పాలు.. నిర్లక్ష్యంపై ఎంఎల్‌ఏ ఆగ్రహం



శ్రీకాళహస్తి,జూలై 3 ప్రభాతవార్త
శ్రీకాళహస్తిలోని తెలుగుగంగ కాలనీలో ఉన్న బిసి హాస్టల్‌లో గురువారం ఉదయం అల్పాహారంలో 'జెర్రి' దర్శన మిచ్చింది. దాంతో అల్పాహారం తీసుకున్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సిబ్బంది నిర్లక్ష్యంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేసారు. వంట వండిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. బిసి హాస్టల్స్‌లో ఇలా ఎందుకు జరుగుతుందన్నది చర్చనీయాంశంగా మారింది.

శ్రీకాళహస్తిలోని సంక్షేమ హాస్టళ్ళలో రోజు రోజుకు నిర్లక్ష్యం పెచ్చుపెరిగిపోతుంది. 15 రోజుల ముందు బిసి హాస్టల్‌లో పులిసిన ఇడ్లి పిండితో తయారు చేసిన ఆహారాన్ని భుజించిన విద్యార్థులు 16 మంది ఆసుపత్రి పాలు అయ్యారు. గురువారం ఉదయం శ్రీకాళహస్తిలోని బిసి హాస్టల్ (తెలుగుగంగ కాలనీ)లో ఉదయం అల్పాహారం తీసుకుంటున్న విద్యార్థుల్లో ఒక విద్యార్థి టిఫిన్‌లో 'జెర్రి' కనబడింది. దాంతో ఆ విద్యార్థులు పారేసి వెళ్ళారు. బాలికల జూనియర్ కళాశాల వెళ్ళగా అక్కడ ప్రార్థన సమయంలో ఓ విద్యార్థి స్పృహ తప్పి పడిపోయింది. వెంటనే ఆ బాలికను ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురి కావటంతో వారిని కూడా ఆసుపత్రికి తరలించారు. దాంతో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు ఆందోళనకు గురయ్యారు. శ్రీకాళహస్తి జూనియర్ శాలలో చదువుతున్న విద్యార్థులు హాస్టల్‌లో ఉప్మా తినటానికి సిద్ద మయ్యారు. ఉప్మాలో జెర్రి ఉండటంతో భయభ్రాంతులయ్యారు. కళాశాలకు వెళ్ళిన విద్యార్థుల్లో మోషణ అనే విద్యార్థి ప్రార్థనలో కళ్ళు తిరిగి పడిపోయింది. తీవ్ర అస్వస్థతకు గురికావటంతో అదేహాస్టల్‌లో ఉన్న విద్యార్థి జోత్స్న కుమారిలు వాంతులు చేసుకుంటుండగా ప్రిన్సిపల్ లెక్చరర్లు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి చేర్చారు. అక్కడ వైద్యం అందించారు.

**సస్పెండ్ చేయండి:ఎంఎల్‌ఏ**

శ్రీకాళహస్తి బిసి బాలికల వసతి గృహంలో గురువారం ఫుడ్ పాయిజన్ కావటం దురదృష్టకరమని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. వంట వారు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అంతుపట్టడం లేదన్నారు. చిన్నారులకు అందించే ఆహారాన్ని జాగ్రత్తగా వ్యవహరించాల్సిన కుక్‌లు నిర్లక్ష్యంతో నిత్యం ఫుడ్ పాయిజన్ సమస్యలు తలెత్తుతున్నాయని ఎంఎల్‌ఏ అభిప్రాయపడ్డారు. ఆ సుపత్రిలో విద్యార్థులతో మాట్లాడారు. ఎందుకు ఎలా జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి డాక్టర్లతో చర్చించరు. సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మితో చర్చించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఏదైనా సమస్య ఉంటే చెప్పాలని కోరారు. నిర్లక్ష్యంగా వ్యవహారించిన సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రికి బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులతో పాటు రావిళ్ళ మునిరాజానాయుడు, విజయకుమార్ నాయుడు, సుబ్బయ్య, బాలాజి, సిఐ నాగార్జున్‌రెడ్డి, రేణుకాదేవి ఉన్నారు. సంక్షేమ హాస్టళ్ళ అదికారి మునీంద్ర హాజరయ్యారు.



## వికలాంగుల ఆర్థిక సాధికారితే లక్ష్యంగా అడుగులు

చిత్తూరు, జులై 3 ప్రభాతవార్త:
వికలాంగుల సాధికారిత విభాగం, వికలాంగుల సామాజిక, సాంస్కృతిక, విద్యా, ఆర్థిక సాధికారిత కోసం వారి సమగ్ర అభివృద్ధి నిర్ధారించేవిధంగా కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం వివిధ కేంద్రీకృత పథకాలను అమలు చేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకుని వికలాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖ మంత్రి రాందాస్ ఆధవాలే అన్నారు. చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం, ఎఎల్ఐఎంసిఓ ద్వారా కేంద్ర మంత్రి రాందాస్ అధవాలే వీల్ ఛైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, ట్రైనీ కలెక్టర్ నరేంద్రపాడల్, డిఆర్ఓ మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు కృషి కారణంతోనే కేంద్రంలో మూడవ సాది బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల హక్కుల చట్టం-2016 మేరకు వైకల్య వర్గాలను 7 నుండి 21 పెంచడం జరిగిందన్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు 3 నుండి 4 శాతంకు, ప్రభుత్వ సహాయంతో పని చేసే ఉన్నత విద్యా సంస్థల్లో రిజర్వేషన్లను 3 నుండి 5 శాతంకు పెంచడం జరిగిందన్నారు. జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో బుద్ధి మాంద్యం, అంగ వైకల్యం కల్గిన వారికి సహాయం అందించడానికి ప్రభుత్వంతో కొన్ని స్వచ్ఛంద సంస్థలు కలిసి పని చేస్తున్నాయని అందులో అలింకో సంస్థ ఒకటన్నారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ అంగవైకల్యం కల్గిన వారికి కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సాధికార మంత్రిత్వ శాఖ ద్వారా ఉపకరణాలు అందించడంలో భాగంగా లబ్దిదారులను గుర్తించే ప్రక్రియ చేపట్ట డం జరిగిందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ వయోవృద్ధులు, విభిన్నప్రతిభావంతులకు ఉపకరణాలు అందించడం జరిగిందన్నారు.



## డిప్యుటీ ఎంపిడిఓగా సత్యనారాయణ

**పాలసముద్రం, జులై 3 ప్రభాతవార్త:** పాలసముద్రం మండల డిప్యుటీ ఎంపిడిఓగా నరసింహాపురం పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ నియమితులయ్యారు. నరసింహాపురం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తూ అవినీతికి దూరంగా వుంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఈ క్రమంలో సత్యనారాయణను డిప్యుటీ ఎంపిడిఓగా నియమిస్తూ జడ్పీ సిఇఒ రవికుమార్‌నాయుడు ఉత్తర్వులు జారీ చేయడంతో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలుగుదేశం ప్రభుత్వంతోనే సంక్షేమం

**శ్రీరంగరాజపురం, జులై 3 ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో ప్రజలు సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంథమనేని జయశంకర్‌నాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని ముదికుప్పం గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను మండల తెలుగుదేశం అధ్యక్షుడు గంథమనేని జయశంకర్‌నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జయశంకర్‌నాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్‌లో భాగంగా ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, పెన్షన్లు, దీపం కనెక్షన్లు, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, మహిళలకు ఉచిత బస్సు, అన్న క్యాంటీన్ల పునరుద్దరణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గంధమనేని రాజశేఖర్‌నాయుడు, చొక్కా మడుగు కుమార్, పైనేని మురళీ, మాజీ ఎంపిటిసీలు వేమననాయుడు, కెఎం రవి, తయ్యూరు నాగరాజు, హేమాద్రియాదవ్, పుల్లూరు బాబు, నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన చిట్టిబాబు కొల్లా



**చిత్తూరు, జులై 3 ప్రభాతవార్త:** చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాలలో వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ చేయడానికి గురువారం విచ్చేసిన కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలేను జిల్లా సీనియర్ బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా ఆర్‌అండ్‌బి అతిధిగృహంలో కలిశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు కొల్లా కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కరుణాకరన్, సిద్ధు, సునీల్‌కుమార్, షంషేద్, దానం ఉదయ్, రెడ్డిమస్తాన్, సోమనాథ్‌గౌడ్, శోభన్‌బాబు, శేఖర్, లక్ష్మీపతి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## వాకింగ్ ట్రాక్‌లో టాక్

**శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి నదికి పడమర వైపు ఉన్న కరకట్టమీద వాకర్స్‌తో వన్‌టౌన్ సిఐ డి.గోపి చర్చించారు.ఈ ప్రాంతంలో నిత్యం మందుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయనే విమర్శలు ఉన్నాయి. ఇక్కడ వాకింగ్ చేస్తున్న వృద్దులతో ఏదైనా సమస్యలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. అయితే వృద్దులు వాకింగ్కుఉ అనుకూలంగా ఉందని కానీ ఇక్కడ ప్రతి రోజూ మందుబాబులు, గంజాయి బ్యాచ్‌తో సమస్యలు ఎ దుర్కొంటున్నట్లు వివరించారు. ఇక్కడ ప్రతిరోజూ విజిబుల్ పోలిసింగ్ ఉండేలా చూడాలని కోరారు.అందుకుస్పందించిన సిఐగోపి ప్రతి రోజూ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామన్నారు.

## అన్ని వర్గాలను ఆదుకుంటూ సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు



**శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని 6వ వార్డులో బిసి సంఘ నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలను నిర్వహించారు.వార్డులో చేపట్టి అభి వృద్ది కార్యక్రమాలను ఇంటింటికి వివరిస్తూ ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ అమలుకు నిధులు కేటాయిం చారన్నారు. అన్ని హామీలు ఒకే సారి అమలు చేయలేరు కదా? కాబట్టి ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరధాచారి వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పట్టణంలోని వార్డుల్లో అభివృద్ది శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి చొరవ చూపుతున్నారని వివరించారు. ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నారని వివరించారు. తొలి అడుగు కార్యక్రమంలో బిసి నాయకులు మిన్నల్ రవి, డాక్టర్ యం.ఉమేష్‌రావు క్లస్టర్ ఇన్‌చార్జి పేట బాలాజిరెడ్డి, మునిరాజాయాదవ్,,వజ్రం కిషోర్, తీర్ధం వెంకటేశ్వర్లు, రామచంద్రయ్య, పద్మజ, చాంద్‌బాషా, నారాయణ, దేవరాజ్ పాల్గొన్నారు.

## ఎట్టకేలకు నేడు ఈఏపీసెట్ నోటిఫికేషన్ విడుదల

**తిరుపతి విద్య జులై 3 ప్రభాత వార్త** ఈఏపీసెట్ కౌన్సి లింగ్ ప్రక్రియకు సాంకేతిక విద్యాశాఖ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేయనుంది.దీంతో ఇంజనీరింగ్,అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులలో ప్రవేశాల కోసం సుదీర్ఘకాలం వేచి చూసిన విద్యార్థులకు కాస్త ఊరట లభించినట్లైంది.విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల 7 నుంచి 16వ తేదీ వరకు రిజిస్ట్రేషన్,ఫీజు చెల్లింపుకు అవకాశం ఇస్తూ 18వరకు వెబ్ ఆప్షన్లకు ఎంట్రీకి అవకాశం కల్పించనున్నారు.22న సీట్ల కేటాయింపు జాబితాను విడుదల చేయనున్నారు.23 నుంచి 26వ తేదీవరకు సీట్లు కేటాయించిన కళాశాలలో విద్యార్థులు రిపోర్టు చేయాల్సి ఉంటుంది.ఆగష్టు 4వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. మే 21 నుంచి 27వరకు ఈఏపీసెట్ (ఎంసెట్) పరీక్షలు నిర్వహించగా జూన్ 8న ఫలితాలు విడుదలయ్యాయి.ఫలితాలు విడుదలై సుమారు నెల రోజుల తర్వాతా కౌన్సిలింగ్ ప్రక్రియ చేపడుతుండటం గమనార్హం.ఇప్పటికే జిల్లాలో వేల సంఖ్యలోవిద్యార్థులు ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు అడ్మిషన్లు పొందిన విషయం తెలిసిందే.

## ఏటీఎం దొంగ అరెస్ట్



**రేణిగుంట జులై 3 ప్రభాతవార్త** ఏటీఎం సెంటర్ల వద్ద ఏటీఎం కార్డులను తస్కరించి డబ్బులు డ్రా చేసుకునే యువకుడ్ని రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అతని వద్ద వివిధ బ్యాంకులకు చెందిన ఏటీఎం కార్డులు, స్వైపింగ్ మిషన్, మొబైల్, 6000 రూపాయల డబ్బులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకథనం మేరకు ప్రకాశం జిల్లా మర్రి పూడి మండలం కూచిపూడి గ్రామానికి చెందిన శ్రీనివాసులు (30) యువకుడిని సీఐ మంజునాథ్ రెడ్డి పర్యవేక్షణలో ఎల్లమండ్యం ఏటీఎం వద్ద కానిస్టేబుళ్లు మహేంద్ర,మణి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ శ్రీనివాసులు రెడ్డి అనే యువకుడు ఎవరైనా ఏటీఎం సెంటర్లలో ఏటీఎం కార్డులు మర్చిపోతే అదే ఏటీఎం కార్డు ఉపయోగించి రాండంగా పిన్కోడ్ నొక్కి డబ్బులు డ్రా చేసేవాడని తెలిపారు. తిరుపతిలో ఏటీఎం సెంటర్ల సమీపంలో తిరుగుతూ మే నెల 16వ తేదీ శెట్టిపల్లి ఏటీఎం సెంటర్ నందు ఒక వ్యక్తి ఏటీఎం కార్డు మర్చిపోయాడన్నారు. అదే ఏటీఎం కార్డు ఉపయోగించి 6900 రూపాయలు డ్రా చేసుకున్నట్లు చెప్పారు. అంతకుముందు ఎంఆర్ పల్లి సర్కిల్ వద్ద ఉన్న ఐసిఐసిఐ ఏటీఎం సెంటర్లో ఇలాంటి నేరానికే పాల్పడ్డారన్నారు.అదే క్రమంలో ఎల్లమండ్యం ఏటీఎం సెంటర్ వద్ద అనుమానాస్పదంగా నిలబడి ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. అతని వద్ద వివిధ బ్యాంకులకు చెందిన ఏటీఎం కార్డులు, స్వైపింగ్ మిషన్, మొబైల్ ఫోన్ 6000 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

## సిఎం చంద్రబాబుకు సాదర వీడ్కోలు

**శాంతిపురం, జులై 3 ప్రభాతవార్త**

రెండు రోజుల కుప్పం పర్యటన ముగించుకున్న సిఎం చంద్రబాబునాయుడుకు గురువారం సాయంత్రం ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సాదర వీడ్కోలు పలికారు. గురువారం సాయంత్రం తుమ్మిశి హెలిప్యాడ్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా సిఎం చంద్రబాబు బెంగళూరు హెచ్ఎఎల్ ఎయిర్‌పోర్టుకు బయలుదేరారు. సిఎం చంద్రబాబుకు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడ పిడి వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, స్థానిక నేతలు వీడ్కోలు పలికారు.

## విద్యార్థులను అభినందించిన సిఎం చంద్రబాబు

**శాంతిపురం, జులై 3 ప్రభాతవార్త**



కుప్పంలోని ప్రభుత్వ వృత్తి విద్య కళాశాలలో ఇంటర్ చదువుతూ మొదటి సంవత్సరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను సిఎం చంద్రబాబునాయుడు అభినందించారు. అనూష, భవ్యశ్రీ, అభినయశ్రీ, హసీనాబీ, భానుప్రియ, దివ్యవాణి, ఈశ్వర్‌ప్రసాద్ అనే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి షైనింగ్ స్టార్ అవార్డులు సాధించడం పట్ల సిఎం సంతోషం వ్యక్తం చేశారు. మరింత బాగా చదువుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జగదీష్‌బాబు పాల్గొన్నారు.

## ప్రజలనుంచి వినతులు స్వీకరించిన సిఎం చంద్రబాబు

**శాంతిపురం, జులై 3 ప్రభాతవార్త**



కుప్పం పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు రెండోరోజు ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. శివపురం వద్ద తన నివాసం వద్దకు చేరుకున్న ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలపై అప్పటికప్పుడే జిల్లా అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. పలువురు దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందించగా ఆయన వాటిని స్వీకరించి తగు సాయం కోసం చర్యలు తీసుకుంటామన్నారు.

## వైఎస్ జగన్‌ను కలసిన భాగ్యరాజ్

**కుప్పంరూరల్, జులై 3 ప్రభాతవార్త**



వైకాపా అధినేత వైఎస్ జగన్‌ను కుప్పం టౌన్‌బ్యాంక్ మాజీ ఛైర్మన్, వైకాపా రాష్ట్ర యువజన విభాగం జాయింట్ కార్యదర్శి భాగ్యరాజ్ ప్రభంజన్ కలిశారు. తాడేపల్లి వైకాపా కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంకు ఆయన హాజరు కాగా యువ జన విభాగం పటిష్టతపై వైఎస్ జగన్ తగు సూచనలు ఇచ్చినట్లు భాగ్యరాజ్ తెలిపారు.

## మంత్రి సత్యకుమార్‌కు బిజెపి నేతల ఘనస్వాగతం

**వి.కోట, జులై 3 ప్రభాతవార్త**



రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు పలమనేరు నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు విజయ్ కుమార్ అధ్వర్యంలో పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు. గురువారం మంత్రి సత్యకుమార్ కుప్పం పర్యటన అనంతరం కొంగాటం గ్రామంకు విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలో పిహెచ్‌సి ఏర్పాటుచేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు మంత్రికి బిజెపి నేతలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి



**పెనుమూరు, జులై 3 ప్రభాతవార్త:** తీవ్ర ఆర్థిక సంక్షోభంలో వున్న రాష్ట్రంను ఒక్క ఏడాదిలోనే గాడిలో పెట్టి ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సిఎం నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందని మండల దేశం నాయకుడు వండ్లపుడి తులసీనాయుడు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెనుమూరులో గురువారం ఆయన ఇక్కడి ప్రజలకు కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలైన మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ పంపిణీ, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్న క్యాంటీన్ల పునరుద్దరణ, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు లాంటివి అమలు చేసిన ఘనత సిఎం నారా చంద్రబాబునాయుడుకు మాత్రమే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు బుజ్జిరెడ్డి, ఆజాద్, మునిరత్నం, మునికృష్ణయ్య, లోకయ్య, మున్నాపాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి స్వాగతం



**చిత్తూరు, జులై 3 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం చిత్తూరులో వికలాంగులకు ఉపకరణాలు పంపిణీ చేయడానికి విచ్చేసిన కేంద్ర మంత్రి రాందాస్ ఆత్వాలేను దక్షిణాది రాష్ట్రాల బిసీ సంక్షేమ సంఘ ఇన్‌ఛార్జి పి.షణ్ముగం స్వాగతం పలికారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులకు ఆయన పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నేడు కాణిపాకం ఆలయ హుండీల లెక్కింపు

**కాణిపాకం, జులై 3 ప్రభాతవార్త:**

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శుక్రవారం హుండీల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. స్థానిక ఆస్థాన మండపంలో ఉదయం 7 గంటలకు స్థానిక యూనియన్ బ్యాంకు వారిచే జరిగే హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలని కోరారు.

## 6న కాణిపాకం ఆలయ ఉభయదారుల సమావేశం

**కాణిపాకం, జులై 3 ప్రభాతవార్త:**

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ఉభయదారులు సమావేశం ఈనెల 6న జరుగుతుందని ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. దేవస్థానంలో జరుగనున్న 2025 స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు గురించి 14 గ్రామాల బ్రహ్మోత్సవాల ఉభయదారులతో ఈనెల 6న మధ్యాహ్నం 2 గంటలకు శ్రీమణికంఠేశ్వరస్వామి దేవాలయం నందు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈసమావేశానికి ఆలయ ఉభయదారులు, ఇంజనీరింగ్, పరిపాలనా విభాగం అధికారులు, ఆలయ సిబ్బంది తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## అనాధ శవానికి ఏఎస్ఐ అంత్యక్రియలు

**పుంగనూరు, జులై 3, ప్రభాతవార్త**



పట్టణంలో అనారోగ్యంతో మృతి చెందిన అనాధ శవానికి ఏఎస్ఐ అశ్వర్థ లోకేష్ నారాయణ గురువారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా బుధవారం గుర్తు తెలియని చిత్తు కాగితాలు ఏరుకునే వ్యక్తి మరణించి ఉండడాన్ని ప్రజలకు కనుగొన్నారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేయగా వారు వివరాలు కనుక్కునేందుకు ప్రయత్నం చేసిన మృతునికి ఎవ్వరూ ముందుకు రాలేదు. గురువారం మధ్యాహ్నం వరకు ఎదురుచూసిన ఏఎస్సై అశ్వర్థ నారాయణ అనాధ శవానికి అంత్యక్రియలు చేయడానికి ఉపక్రమించారు. మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది ఆకారంతో గురువారం మధ్యాహ్నం పట్టణ పొలిమేరలో అంత్యక్రియలు నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఏఎస్ఐ అశ్వర్థ నారాయణ ను పలువురు అభినందించారు.

## శ్రీ కిరాత వైష్ణవీదేవిగా అమ్మవారు



**చౌడేపల్లి, జులై 3 ప్రభాతవార్త**

శ్రీకిరాత వైష్ణవీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శన మిచ్చింది. పుదిపట్ల స్వయంభు వైష్ణవీదేవి ఆల యంలో జరుగుతున్న వారాహీమాతా నవరాత్రుల సందర్భంగా 8వ రోజున ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వ ర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం, శ్రీకిరాత అలంకరణ గావించారు. అమ్మవారిని దర్శించుకొన్నవారికి ప్రయోగబాధలు, దుష్టగ్రహ పీడ నిర్మూలన కలుగునని భక్తుల విశ్వాసం. దీంతో ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. బిల్లేరుకు చెందిన భార్గవి ఉభ యదారులుగా వ్యవహరించారు. ఆలయ నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తర్ధీ ప్రసాదాలందించారు.

## చంద్రన్న సుపరిపాలనలో " తొలి అడుగు "

**చౌడేపల్లి, జులై 3 ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంవత్సర సుపరిపాలనలో రాష్ట్రం తొలి అడుగు వేసిందని తేదేపా నాయకులు మాదిరాజు లక్ష్మణరాజు (పతిరాజు), మాదిరాజు ప్రదీప్‌రాజులన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని శెట్టిపేట పంచాయతీ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్ళి కూటమి ప్రభుత్వం అమలు చేసిన రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమంపై వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళుతున్నాడని వివరించారు. సూపర్‌సిక్స్ పథకాల అమలును గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సుపరిపాలన గురించి అడిగి తెలుసుకొన్నారు. ఎర్రగంగనపల్లి వద్దగల ఎస్టీ కుటుంబాలకు గత ప్రభుత్వ హయాంలో పక్కాగృహాలు మంజూరయ్యాయనీ, అయితే వైకాపా నాయకుడు కాంట్రాక్టర్ అవతారమెత్తి నాసికరంగా నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. పక్కాగృహాలను పూర్తిస్థాయిలో నిర్మించేలా చర్యలు తీసుకోఆవాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. సింగిల్‌విండో ఛేర్మన్ పగడాల హరిరాయల్, కార్తీక్, విద్యాసాగర్‌నాయుడు, మంజునాథరెడ్డి, గణేష్, బోయకొండ శివ, రామకృష్ణ, నాగరాజరెడ్డి, కాటిపేరి కుమార్‌రెడ్డి, నారాయణరాజు, బిజెపి మండలాధ్యక్షుడు మనోహర్, నరేష్, గురు, శివ, రవి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించండి : యుటిఎఫ్

**చౌడేపల్లి, జులై 3 ప్రభాతవార్త**



మండలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలని యుటిఎఫ్ మండలాధ్యక్షుడు సహదేవ అన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్సీ భవనం వద్ద ఉపాధ్యాయుల సమస్యలపై విద్యాశాఖాధికారులకు యుటిఎఫ్ నాయకులు వినతి పత్రాన్నందించారు. మండల పరిధిలో బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు పూర్తి జీతం(జూన్) చెల్లించాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఐటి షెడ్యూళ్ళను అందజేయాలన్నారు. డిఎస్సీ 2008 ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లకు చెందిన ఎస్ఆర్‌లు నవీకరించాలన్నారు. తమ న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలంటూ ఎంఇఓ తిరుమలమ్మకు వినతి పత్రాన్నందించారు. నాయకులు జగన్మోహన్‌రెడ్డి, హరి, నాగరాజ, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**శాంతిపురం, జులై 3 ప్రభాతవార్త**



కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలో గుండిశెట్టిపల్లి వద్ద బుధవారం బాగా పొద్దుపోయాక గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతుడు తీవ్రంగా గాయపడడంతో చనిపోయాడు. మృతుడు తులసినాయనపల్లికి చెందిన వెంకటేష్ కుమారుడు రాముగా గుర్తించారు. రాళ్లబూదుగూరు పోలీసులు మృతదేహాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏడాది పాలనలో ఏర్పేడు అభివృద్ధి సుగమం

### పారిశ్రామిక హబ్‌గా రూపకల్పన

***శ్రీకాళహస్తి రూరల్,జులై 3 ప్రభాతవార్త***




కూటమి ఏడాది పాలనలో ఏర్పేడు మండలానికి మహర్దశ కల్పించారని మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగ రాజునాయుడు అన్నారు. గురువారం మం దలంలో సరస్వతి కండ్రిగలో ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలను నిర్వహించారు. ఇక స్థానిక నాయకుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఏర్పేడు మం దలం అభివృద్ధికి పట్టుబట్టి నిర్వహిస్తున్నారు. మండలాన్నిఆధ్యాత్మిక చింతనతో పాటు పారిశ్రామికంగాను, విద్యాపరంగా ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఇక జాతీయ రహదారులతోపాటు గ్రామీణ రోడ్లకు మహర్దశ కల్పించారన్నారు. ఏ సమస్యను అయినా మండల నాయకుల అభిప్రాయంతో పరిష్కరించే ఏకైక నాయకుడుబొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. సరస్వతి కండ్రిగలో అధ్వాన్నంగా ఉన్న రోడ్డును బాగు చేసారన్నారు. ఇంటింటికి వెళ్ళి ఏడాది పాలనలో అమలు చేసిన పథకాల కరపత్రాలను అందించారు నాగరాజనాయుడుతో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురువారెడ్డి, పొన్నారావు, కృష్ణవేణి,హంస, సీతాపతిఆచారి, రవినాయుడు, బాబు నాయుడు, సుబ్రమణ్యం హరి,మునెయ్య, అంకయ్య,ప్రసాద్‌నాయుడు,రాంబత్తెయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నలి చెరువు తూము మరమ్మతులతో రైతులకు మేలు

**తొట్టంబేడు,జులై 3 ప్రభాతవార్త**



తొట్టంబేడుమండలంలోని అతి పెద్ద కన్నలి చెరువుకు మహర్ధశ కల్పించటంలో శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ద వహించారు. ఈ నేపథ్యంలో రూ.17.6లక్షలతో మరమ్మతులకు ఆదేశించారు.ఈ పనులను కాంట్రాక్టర్ వెంకటసుబ్బయ్య నిర్వహిస్తున్నట్లు ఆయకట్టు చైర్మెన్ సీతారామిరెడ్డి వివరించారు. తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి చెరువుకు గతంలో తెలుగుగంగ నీటిని అందించుటకు ఎత్తి పోతల పథకంను అమలుకు ప్రయత్నించారు. కానీ కాలువ దిగువ భాగాన అలాగే చెరువు ఎత్తులో ఉండటంతో తెలుగుగంగ నీటిని ఇవ్వలేకపోతున్నారు. ఈ చెరువు ద్వారా అధికారికంగా 272 ఎకరాలు ఆయకట్టు కల్గి ఉండగా అనధికారికంగా మరో 150 ఎకరాలకు పారుదల ఉంది. గతంలో పరిపాలించిన వైకాపా హయాంలో ఎన్ని సార్లు మొరబెట్టుకున్నా పట్టించుకోలేదని ఆయకట్టు చైర్మెన్ వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తాము ఒక్కసారి గ్రామానికి చెందిన కన్నలి ప్రతాప్‌రెడ్డి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డికి దృష్టికి తీసుకురాగా వెంటనే తూము మరమ్మత్తులను మొదటి దశలో నిధులు మంజూరు చేసారన్నారు. తూము పనులు పూర్తి అయితే 13 గ్రామాలకు సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు.

## జ్ఞాన సంపదకు నిలయం సంస్కృత వర్సిటీ



**తిరుపతి విద్య జులై 3 ప్రభాత వార్త**

జాతీయ సంస్కృత వర్సిటీ జ్ఞాన సంపదకు నిలయమని సంస్కృత భాషాభివృద్ధిలో దినదినాభి వృద్ధి చెందడం గర్వకారణమని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల అహోబిలం మఠం అందించిన అత్యంత ప్రతిష్టాత్మకమైన బిరుదులను స్వంతం చేసుకున్న పలువురు ఆచార్యులను ఆయన గురువారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంస్కృత వర్సిటీ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం వర్సిటీలోని అధ్యాప,అధికారుల బృందం సమిష్టికృషి అన్నారు.పలు శాస్త్రాలలో విద్వాంసులు, నిపుణులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా బిరుదాంకితులైన విశిష్టాద్వైత వేదాంత విభాగ అధ్యక్షులు ఆచార్యులు కేఈ దేవనాదన్,ఆగమ విభాగ ఆచార్యులు దర్శన స్కూల్ డీన్ విష్ణు భట్టాచార్యులు,డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ రంగనాథన్, మీమాంస విభాగ అధ్యక్షులు డాక్టర్ టీఎస్ఆర్ నారాయణను వర్సిటీ తరపున సన్మానించి,అభినందనలు తెలియజేశారు.ఈ రిజిస్ట్రార్ వెంకట నారాయణ రావు,డీన్ రజినీకాంత్ శుక్ల,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కువైట్‌లో తెలుగు కళా సమితి అధ్యక్షులుగా హేమచంద్ బసవ

**తిరుపతిరూరల్, జులై 03 ప్రభాతవార్త:**

తెలుగుభాష, సాంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉన్న తెలుగు కళా సమితి కువైట్‌లో విస్తరించింది. కువైట్ తెలుగు కళా సమితి అధ్యక్షులుగా హేమచంద్ బసవను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కువైట్‌లో తెలుగు ప్రజలు 2025-26 సంవత్సరానికి గాను తెలుగు కళా సమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తూ, భారత రాయబార కార్యాలయంలో నమోదైన ఈ సంస్థ 1988 నుంచి సాంస్కృతిక కార్యకలాపాల వేదికగా సేవలు అందిస్తుంది. అధ్యక్షులుగా హేమ్‌చంద్, ఉపాధ్యక్షులుగా బిసి శేఖర్‌రాజు, ప్రధాన కార్యధర్శిగా ఎన్.వి.కె ప్రసాద్ (నాని), సహాయ కార్యధర్శిగా ఆచంట ఎన్.బి.కృష్ణప్రియ, కోశాధికారిగా సరికా సత్యశ్రీధర్‌లను కోర్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఏరియా ఎగ్జిక్యూటివ్స్‌గా నాయుడు విజయలక్ష్మి, నానబాల ప్రణీత్, గుంటూరి సునీల్‌కుమార్, గట్ల ప్రియదర్శన్‌రెడ్డి, తడికమల్ల సాయి అనుహ్య, బత్తుల వినోద్ కుమార్, నాగిరెడ్డి నాగమునిరెడ్డిని ఎన్నుకున్నారు. తెలుగు కళా సమితి నూతన అధ్యక్షుడు హేమ్‌చంద్ బసవ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు కళా సమితికి అభివృద్ధి కృషి చేసిన పూర్వ కోర్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు భాష, సాంప్రదాయాల రక్షణకు అంకితంగా పని చేయడంతో పాటు యువత భాగస్వామ్యాన్ని పెంపొందించడమే మా కమిటీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. కువైట్‌లో తెలుగు భాష అభివృద్ధి కృషి చేయడంతో పాటు తెలుగు ప్రజలకు అండగా ఉంటూ సేవలు అందిస్తానని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఈగల్ క్లబ్స్

పాకాల, జులై 3, ప్రభాతవార్త

పొగాకు ఉత్పత్తులకు, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి, అలాగే విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకూడదని పిల్లల అలవాట్లపై తల్లితండ్రుల నిఘా నిరంతరం అవసరం అని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పాకాల మండలం పరిషత్ ఉన్నత పాఠశాల మొగరాల గ్రామం నందు ఈగల్ క్లబ్స్ (ఎలైట్ ఏంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ క్లబ్స్)ను సమన్వయకర్త వనపర్తి



వెంకట సిద్ధులు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన మరియు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుమలత గురువారం తెలిపారు. ఈ క్లబ్ ద్వారా పాఠశాల ల్లోని విద్యార్థులకు పొగాకు ఉత్పత్తులైన సిగరెట్, బీడీ, హాంసు, సిగార్, మత్తు పదార్థాలైన మాదకద్రవ్యాలు, గంజాయి, ఓపియం, వాడటం వలన కలిగే తీవ్ర అనర్థాలు, అనారోగ్య సమస్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనుకాకుండా చూడడం, సమాజాన్ని చైతన్య పరచడం, పాఠశాలను డ్రగ్స్ రహిత పాఠశాలగా తయారు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త వనపర్తి వెంకట సిద్ధులు, ఉపాధ్యాయులు సుల్తాన్, నీరజ , ప్రమోదిని, రామమూర్తి, విమలా విక్టోరియా, ఆదికేశవులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరులో పునఃప్రారంభం అవుతున్న శాంతి థియేటర్



పుత్తూరు రూరల్, జులై 3 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని ఎస్జే సినిమాస్ సౌజన్యంతో శాంతి థియేటర్లో శుక్రవారం సోనీ డిజిటల్, డాల్బీ అట్మాస్ 7.1 సరౌండింగ్ సిస్టంతో కొత్తసీట్లతో నూతన సినిమా స్క్రీన్తో సినీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉందని థియేటర్ యాజమాన్యం తెలిపారు. హీరో నితిన్ తమ్ముడు సినిమాతో పునఃప్రారంభం అవుతున్న థియేటర్ను సినీ అభిమాన ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.

## రాచపాళెం జెడ్పీ ఉన్నత పాఠశాలను ఉప విద్యాశాఖ అధికారి తనిఖీ

పుత్తూరు రూరల్, జులై 3 ప్రభాతవార్త:



పుత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు పుత్తూరు మండలం రాచపాళెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆయన 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఎక్కువ మంది విద్యార్థులు 580 మార్కులు తీసుకుని రావాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై 6వ తరగతి విద్యార్థుల ఎన్రోల్మెంట్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ మిత్ర ద్వారా అందించిన పుస్తకాలు, యూనిఫామ్, షూలు, బెల్టులు, బ్యాగ్లు వివరాలను ప్రధానోపాధ్యాయులు ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలను సందర్శించి ప్రతి విద్యార్థి యొక్క వైకల్యం గురించి క్షుణ్ణంగా ప్రత్యేక ఉపాధ్యాయురాలు ఎస్. గీతని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల రికార్డులను మౌలిక వసతులు, మధ్యాహ్నం భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తపరచారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయులు మాగపతి, ఉపాధ్యాయులు, ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, ఉపాధ్యాయురాలు ఎస్.గీత, తదితరులు ఉన్నారు.

## రౌడియిజానికి చెక్:మంచిని పంచుదాం:

### మైనారిటిల సంక్షేమానికి విశేష కృషి తొలిఅడుగులో ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రాంతం.ఇక్కడ శాంతి భద్రతలకు నిలయం అని శాసనసభ్యుడు సుధీర్రెడ్డి అన్నారు. గురువారం దర్గా మిట్టలో ఆయన సుపరపాలనలో తొలిఅడుగు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయనకు ముస్లింలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మైనారిటిల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నామని వివరించారు. తాను గెలిచిన మొదటి సంవత్సరం ముస్లింలు భక్తి శ్రద్దలతో పండగల సందర్భంగా నమాజులు జరుపుకొనుటకు అనుకూలంగా ఏర్పాట్లు చేసామన్నారు. షాదీమహల్ బాగు చేసామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. రాబోవు రోజుల్లో తుడా నిధులతో పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించామన్నారు.ఇక రౌడీయిజంను తుదముట్టించుటకు కఠినంగా వ్యవహరిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో పరిశీలకుడు అంకయయచౌదరి, పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, క్లస్టర్ ఇన్చార్జి కంఠారమేష్, యూనిట్ ఇన్చార్జి పోలూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు కార్యదర్శి కాసరం రమేష్, మీడియా ఇన్చార్జి దుర్గా ప్రసాద్, ప్రతాప్, మైనారిటి నాయకుడు షేక్ షాకిర్ అలి సుబ్బయ్య, గోపినాథ్, రూపేష్, షఫీ, గోపి,యశ్వంత్ అర్ముగం, జయప్రకాష్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ మెకానికల్ దినోత్సవం: మెకానికల్స్కు అండగా ఉంటా!

### ర్యాలీ ప్రారంభించిన ఎంఎల్ఏ



శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని మెకానికల్స్ గురువారం 'ప్రపంచ మెకానికల్ దినోత్సవాన్ని' ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలిని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర టూ వీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి గండబోయిన రామకృష్ణఅధ్యక్షులు దాయనేని ధర్మారావులు ఎంఎల్ఏకు వినతి పత్రం అందిస్తూ ప్రతి టూ వీలర్ మెకానిక్కు కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలని, ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు.ప్రమాదబీమా వైద్యసదుపాయం కొరకు సాధారణ,ప్రమాదవశాత్తు జరిగేమరణాలకు ఆయా కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు సాయం చేయాలన్నారు. టూ వీలర్స్ మెకానిక్ వృత్తిలో వచ్చిన విప్లవాత్మక నూతన బి.యస్.5,బియస్-6 టెక్నాలజీని ప్రభుత్వ ఈ వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు నేర్పించాలని,ఎలక్ట్రిక్ బైకులు,స్కూటర్ల మరమ్మత్తు చేయటం వంటివి నేర్పించటం ద్వారా నూతన తరానికి కూడాఈ రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగు పరచేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని అందుకు శాసనసభ్యులు సహకరించాలన్నారు. ఈ ర్యాలిలో స్థానిక నాయకులు అంజద్బాషా సారథ్యంలో పట్టణంలోని మెకానికల్స్ యూనిఫారాలుధరించి ర్యాలిలో పాల్గొన్నారు. ర్యాలి ఎపిసీడ్స్కూడలి నుంచి విఎంసి సర్కిల్ వరకు సాగింది. స్థానిక నాయకులు అభ్యర్థన మేరకు అందరు మెకానికల్స్కు అండగా ఉంటానని ఆర్థిక సహాయం అందిస్తామని, అలాగే గూడులేని వారికి గూడు సదుపాయం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

## విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకుడు

శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుగంగ కాలనీలో ఉన్న బాలికల బిసి హాస్టల్లో ఫుడ్పాయిజన్ జరిగి ఆసుపత్రి పాలైన విద్యార్థులను గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు వారి సహచరులు పరామర్శించారు. ఫుడ్ పాయిజినింగ్ ఎలా జరిగిందనే అంశాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో హాస్టళ్ళ పరిస్థితి ఆందోళన కల్గిస్తుందని కాంగ్రెస్ నాయకుడు తలపా దామోదర్రెడ్డి వ్యాఖ్యానించారు. 15రోజుల క్రితం బిసి హాస్టల్లో పులిసిన పిండితో తయారు చేసిన ఇడ్లిలను తిన్న విద్యార్థులు 16 మంది ఆసుపత్రి పాలు కాగా నేడు మరో హాస్టల్లో ముగ్గురు ఆసుపత్రి పాలయ్యారని వివరించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన షేక్ కరీముల్లా, నవీన్, చందు,చరణ్,సారధి తదితులున్నారు.

## కాసరం విద్యార్థులకు విక్రమ్ స్టడీమెటిరియల్

తొట్టంబేడు,జులై 3 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలం కాసరం మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు శ్రీకాళహస్తి లోని విక్రమ్ విద్యా సంస్థల నిర్వాహాకులు స్టడీమెటీరియల్ను అందించారు. కాసరం పాఠశాలలో 63 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు .విక్రమ్ విద్యాసంస్థల నిర్వాహాకులు సామాజిక సేవలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు చదువుకునేందుకు వీలుగా పాఠ్యపుస్తకాలను అందించాని భావించారు.ఈ నేపధ్యంలో విద్యాసంస్థల యాజమాన్యం నిర్వాహాకులు కె.మునిలక్ష్మీ, డాక్టర్ ఇ చంద్రశేఖర్లు నోట్ పుస్తకాలు, పలకలు పంపిణి చేసారు. హెచ్ఎం పి.శ్రీనివాసులు మాట్లాడుతూ నిరంతర విద్యాసేవలో భాగంగా విక్రమ్ విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విక్రమ్ సంస్థ నుంచి ఎం.మల్లికార్జున్, ఎస్.సునీల్, ఏ.రామకృష్ణ పాల్గొన్నారు. విద్యాకమిటి చైర్మెన్ పి.విపుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని డీఈవో ఆకస్మిక తనిఖీ

**వడమాలపేట, జులై 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎస్.కుమార్గురువారం వడమాలపేటలోని భవిత కేంద్రాన్నిఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల యొక్క విద్యా సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థుల విద్యాభివృద్ధికి పలు సూచనలు చేశారు. కేంద్రంలోని విద్యార్థులందరికి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక ఇచ్చారా..తల్లికి వందనం డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. డీఈవో మాట్లాడుతూ జిల్లాలో 34 భవిత కేంద్రాలు ఉన్నాయి, 66 మంది ప్రత్యేక విద్యావంతులు, ఉన్నత పాఠశాల పరిధిలో 42 మంది స్కూలు అసిస్టెంట్లు స్పెసల్ ఎడ్యుకేషన్లోపని చేస్తున్నారని తెలిపారు. సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ గౌరిశంకర్ మాట్లాడుతూ భవిత కేంద్రంలో ఉన్న ప్రతి విద్యార్థి యొక్క వైకల్యం గురించి క్షుణ్ణంగా ప్రత్యేక ఉపాధ్యాయురాలు విజయకుమారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా సహిత విద్యా సమన్వయకర్త చంద్రశేఖర్రెడ్డి, సీఎంవో సురేష్, ఏపీవో సుధాకర్, మండల విద్యాశాఖ అధికారి తులసిరాం తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వినియోగిస్తే కఠినచర్యలు : సిఐ సుదర్శన్ ప్రసాద్



పాకాల, జులై 3, ప్రభాతవార్త

డ్రగ్స్ అమ్మిన, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక డా. సుదర్శన్ ప్రసాద్ హెచ్చరించారు. గురువారం పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ క్రైమ్, శక్తియాప్,సోషల్ మీడియా వంటి అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వలన కలిగే ఇబ్బందులు, శిక్షలు,సైబర్ నేరాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు. విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగం దానివలన కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ మాసులామణి, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### టిడిపి సీనియర్ నాయకుడు చినబాబు

రామచంద్రాపురం, జులై 3 ప్రభాతవార్త:



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి చినబాబు అన్నారు. గురువారం కమ్మపల్లిలో కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి పనులను, అందించిన సంక్షేమఫలాలను వివరించారు. ఎంఎల్ఏ పులివర్తి నాని సహకారంతో మండలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. మహిళలకు రూ.10 కోట్లు రుణాలు ఇప్పించడమే కాకుండా టైలరింగ్ శిక్షణ ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంఎల్ఏ కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, నాయకులు జనార్ధన్ చౌదరి, కోరా హరిప్రసాద్, కొట్టే నరశింహారెడ్డి, లెక్కల సురేంద్ర నాయుడు, పాలడుగు సురేష్, మునిచంద్ర నాయుడు, మధుసూదన్ రెడ్డి, మునిరామి రెడ్డి, ధనంజయులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశక్తి పీఠంలో మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ

రామచంద్రాపురం, జులై 3 ప్రభాతవార్త:



రాయలచెరువు సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠం లో జరుగుతున్న శ్రీవారాహి నవరాత్రి ఉత్సవాలలో క్లీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ సందర్శించారు. పీఠంలోని పరివార దేవతలకు పూజలు నిర్వహించి మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పఠాం వ్యవస్థాపకులు సిద్ధేశ్వరానంద మహాభారతి స్వామి, మాతాజీ రమ్యానంద భారతి ఆశీస్సులు పొందారు. అదేవిధంగా బిసివై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ శ్రీపాతాళ శ్వేత వారాహి దేవికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి ఆశీస్సులు పొందారు. పీఠం ప్రధాన కార్యనిర్వహణాధికారి ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## బిఎన్ రెడ్డికి డాలర్స్ ఘన నివాళి



రామచంద్రాపురం, జులై 3 ప్రభాతవార్త:

ప్రముఖ పారిశ్రామికవేత్త బిఎన్ రెడ్డికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఘన నివాళులర్పించారు. గురు వారం సి.రామాపురంలోని ఆయన సమాధి వద్దకు చేరుకుని పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన చేసిన సేవా కార్యక్రమాలు కీర్తి ప్రతిష్టలు తీసుకువ చ్చాయన్నారు. నవీన్ ప్రియాంక, టిడిపి నాయకులు తానికొండ కేశవులు నాయుడు, కొట్టే నరశింహారెడ్డి, మునిరామిరెడ్డి, ధనంజయ రెడ్డి, కోరా హరిప్రసాద్ సురేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జామినేషన్ డీన్గా అనురాధ

తిరుపతి విద్య జులై 3 ప్రభాత వార్త



పద్మావతి మహిళా వర్సిటీ సోషల్ వర్క్ విభా గపు అధ్యాపకురాలు ప్రొఫెసర్ అనురాధ వర్సిటీ ఎగ్జామినేషన్ డీన్ గా నియమితు ల య్యారు. ఈ మేరకు గురువారం వీసీ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు డీన్ గా కొనసాగిన ప్రొఫెసర్ జీవన్ జ్యోతి రెండు ఏళ్ల పాటు ఆ పదవిలో కొనసా గారు. ఆమె నుంచి ప్రొఫెసర్ అనురాధ బాధ్యతలు స్వీకరించారు.

# తిరుపతి డివిజన్

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా





### తిరుపతి బిజెపి నేతలకు కీలక పదవులు

తిరుపతి రవాణ, జులై 3ప్రభాతవార్త

దక్షిణాదిలో బిజెపిని బలోపేతంచేయడంలో భాగంగా తిరుపతికి చెందిన బిజెపి నేతలకు కీలక పదవులు కట్టబెట్టారు. ఏపి బిజెపి చీఫ్గా మాధవ్ నియామకమైన నేపథ్యంలో తిరుపతికి చెందిన ముని సుబ్రమణ్యం,ఎస్.దయాకర్రెడ్డిలను బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులుగా నియమించింది. విజయవాడలో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఈ ఇద్దరికీ పదవులు ఇవ్వడంపట్ల అభిమానులు, రాయలసీమ బిజెపి నేతలు, ఆ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే మునిసుబ్రమణ్యం బిజెపి రాష్ట్రకార్యదర్శిగా ,ప్రధాన కార్యదర్శిగానూ వివిధ కార్యక్రమాలకు జోనల్ ఇన్ఛార్జిగా ,అసెంబ్లీ కన్వీనర్గా సమర్థవంతంగా పనిచేశారు. రాష్ట్రంలో 40మంది నేతలకు బిజెపి జాతీయ స్థానాల్లో పదవులు దక్కాయి. ఈ సందర్భంగా మునిసుబ్రమణ్యం, దయాకర్రెడ్డి బిజెపి నేత నల్లారి కిరణ్కుమార్రెడ్డి, మాజీ చీఫ్ దగ్గబాటి పురందేశ్వరి, భూపతిరాజుశ్రీనివాసవర్మ, సిఎం రమేశ్, సత్యకుమార్యాదవ్, విష్ణుకుమార్రాజు, సోమువీర్రాజు, జివిఎల్ నరసింహారావులకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగనున్న బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎంపికలో వీరు పాల్గొంటారు

## మోటారువాహనాల నిబంధనలు పాటించండి

### బండి నంబర్ప్లేట్స్ సక్రమంగా ఉండాలి ఆర్టీఓమురళీమోహన్

తిరుపతి రవాణ,జులై 3ప్రభాతవార్త



బయటిప్రాంతాలనుండి తిరుమలకు వచ్చే యాత్రికులు తమ వాహనాలకు సంబంధించి అన్ని రికార్డులను సక్రమంగా కలిగి ఉండాలని, రవాణాశాఖ,పోలీసుశాఖ అధికారులు తనిఖీ చేసే సమయంలో చూపాలని తిరుపతి జిల్లా రవాణాశాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చర్యలు తప్పవన్నారు. రవాణాశాఖ,పోలీసుశాఖ సంయుక్తంగా మోటారువాహనాల నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను తనిఖీచేసి భారీగా జరిమానా విధించారన్నారు. తిరుపతి జిల్లా రవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్రాజుల ఆదేశాలతో తిరుమలకు యాత్రికులను తీసుకువస్తున్న వాహనాలు అన్ని నిబంధనలు మేరకు నడుస్తున్నాయా, మోటారువాహనాల నిబంధనల ప్రకారం రికార్డులు కలిగిఉన్నారా అని టోల్గేట్లో తనిఖీచేశారు. ఆకస్మిక తనిఖీల్లో రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లపైన డ్రైవ్ నిర్వహించి మొత్తం 45వాహనాలు తనిఖీ చేయగా నిబంధనలు ఉల్లంఘించిన 22వాహనాలను గుర్తించి, 1,31,220రూపాయలు జరిమానా విధించామన్నారు. తిరుమలకు వచ్చే అన్ని రకాల వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్ప్లేట్లు హెచ్ఎస్ఆర్పి నిబంధనలకు లోబడి ఉండాలని రవాణాశాఖ అధికారి మురళీమోహన్ తెలిపారు.

## రంగస్థలిలో ఎస్వీరంగారావు జయంతి వేడుకలు

తిరుపతి రవాణ,జులై 3ప్రభాతవార్త



తన నటనలో నవరసాలు పండించిన గొప్ప నటుడు ఎస్వీరంగారావుఅని, తెలుగప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని రాయలసీమ రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. ఎస్వీరంగారావు జయంతిని పురస్కరించుకుని స్థానిక రంగస్థలి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎస్వీ రంగారావు తన ఆహార్యం, అభినయం, గాంభీర్యం డైలాగ్ తెలుగుసినీపరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు. అనేక జానపద,పౌరాణిక, కుటుంబ చిత్రాలలో తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కెఎన్ రాజా,తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి,కొండె సుబ్రమణ్యంరెడ్డి, వెంకటాద్రి, తిరుపా లాచారి, విద్వాన్ కస్పా పద్మనాభం, విజయసింహారెడ్డి, మోహన్, కృష్ణమూర్తిరెడ్డి, రేవతి పాల్గొన్నారు

## తపాల జీవిత బీమా ఏజెంట్లు నియామకాలకు

### వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

తిరుపతి రవాణ,జులై 3ప్రభాతవార్త

తపాలశాఖలో భాగమైన తపాల జీవిత బీమా ,గ్రామీణ తపాల జీవిత బీమా ఏజెంట్లుగా తిరుపతి డివిజన్లోని పలు ప్రాంతాల్లో పనిచేయడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు సీనియర్ సూపరింటెండెంట్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు జులై 7వతేదీ నుండి 11వతేదీ వరకు నేరుగా ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు తిరుపతిలోని ప్రధాన తపాల కార్యాలయంలో వాక్ఇన్ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. 10వతరగతి పాసైన అభ్యర్థులు 18నుండి ఆపైబడిన వయస్సున్నవారు హాజరుకావచ్చన్నారు. తపాల జీవిత బీమా ఏజెంట్లకు ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ కలవన్నారు. అర్హత కలిగిన వారు అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కెఆర్ యామన్రంజిత్కుమార్, ,పిఎల్ఐ, తిరుపతి ప్రధాన తపాల కార్యాలయం, తిరుపతి డివిజన్, 9390736277 నంబర్కు సంప్రదించాలని తెలిపారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమం...అభివృద్ధి

### -'సుఫరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే పులివర్తి నాని

తిరుపతిరూరల్, జులై 03 ప్రభాతవార్త:



చంద్రగిరి నియోజకవర్గాన్ని పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఉమ్మడి శెట్టిపల్లి గ్రామ పంచాయతీలలో గురువారం జరిగిన 'సుఫరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిని ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టారు. ఇంటింటి కరపత్రాలను పంచుతూ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. గత వైసిపి ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. పంచాయతీలో నెలకున్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.టిడిపి నాయకులు ఈశ్వరయ్య, గోఫి తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో నటుడు బాలాజి



శ్రీకాళహస్తి,జులై 3ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని గురువారం సినీనటుడు బాలాజి కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. ఆయనకు తెలుగుదేశం రాష్ట్ర సాంస్కృతిక విభాగంకార్యనిర్వాహాక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి స్వాగతం పలికారు. వారు ఆలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారు. పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా బాలాజి మాట్లాడుతూ తాను సుమారు 30 సంవత్సరాల నుంచి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుంటున్నానని వివరించారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో పేటు పాకం ఆర్ముగం, దేవస్థానం పిఆర్ఓ రవి, మునివెంకటేశ్వర్లు ఉన్నారు

## జనసేనచే అన్నదానం

శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలోని పెండ్లి మండపం వద్ద గురువారం అన్నదానం కార్యక్రమా లను జనసేన నాయకులు నిర్వహించారు. డొక్కాసీతమ్మ స్ఫూర్తితో 51వవారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పేదల ఆకలి తీర్చుటకు కృషి చేస్తున్నారు. ఈ నేప థ్యంలో గురువారం సుమారు 500 మందికి అన్నదానం జరిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలను కావలి శివకుమార్, తోట గణేష్,,బియస్యస్ దుమ్మురాయల్, రామ్, సురేష్, రాజ్యలక్ష్మీ, లత, లక్ష్మీ, ఆర్ ఆర్యమ్ అధ్యక్షులు సిద్దులు గారి ప్రసాద్, నాగేంద్ర, దినేష్, ఆటో నాగరాజు, మురళి రాయల్, ఆశోక్ కార్తీ, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.




## మద్యం మత్తులో కత్తితో దాడి: అసుపత్రి పాలు

శ్రీకాళహస్తిరూరల్,జులై 3 ప్రభాతవార్త

మద్యం మత్తులో ఓ వ్యక్తిమరో వ్యక్తిపై దాడి చేసి గాయపరచినట్లు సిఐ జయచంద్రారెడ్డి గురువారం తెలిపారు. ఆయన అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గుండ్ల కండ్రిగ గిరిజన కాలనీకి చెందిన సీతారాం(40) మద్యం మత్తులో కేశవులు(50) అనే వ్యక్తిని పార్టీ గొడవలు,పాతకక్షలతో దాడికి పాల్పడినట్లు సమాచారం. కేశవులు గ్రామంలోని ఓ చెట్టునీడన కూర్చొని ఉండగా సీతారం వెనుక నుంచి కత్తితో దాడి చేయగా గురి తప్పి దవడ మీద పడగా తీవ్రంగా గాయపడినట్లు సమాచారం ఆయన్ను తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఏర్పేడు పోలీసులు గ్రామానికి వెళ్ళి నిందితుని అదుపులో తీసుకున్నారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వివరించారు.

కెనరా బ్యాంక్ Canara Bank Together we can

ఎం.ఆర్.పల్లి-2 శాఖ, తిరుపతి తిరుపతిజిల్లా

రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద

**రిడెంప్షన్ నోటీసు**

**టు: రుణగ్రహీత: 1) శ్రీమతి మునిరాజమ్మ పేతారి,** భర్త పి.సుబ్బారెడ్డి, 18-4-108/సి, రైల్వే కాలనీ, 1వ క్రాస్, సరస్వతి శిశుమందిరం, తిరుపతి - 517501

**జాయింట్ రుణగ్రహీత:శ్రీ పి.ఉమామహేశ్వర్రెడ్డి** తండ్రి పి.సుబ్బారెడ్డి, 18-4-108/సి, రైల్వే కాలనీ, 1వ క్రాస్, సరస్వతి శిశుమందిరం, తిరుపతి - 517501

**హామీదారు: శ్రీ పి.విశ్వేశ్వర్రెడ్డి** తండ్రి పి.సుబ్బారెడ్డి, 18-4-108/సి, రైల్వే కాలనీ, 1వ క్రాస్, సరస్వతి శిశుమందిరం, తిరుపతి - 517501

అయ్యా/ అమ్మా !

**విషయం: సర్ఫేసి చట్టం, 2002లోని సెక్షన్ 13(8) క్రింద ప్రకారం విముక్తి హక్కును అమలు చేయడం కోసం నోటీసు**

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీ చేయబడుచున్నది.

రుణఖాతా శ్రీమతి మునిరాజమ్మ పేతారి(రుణగ్రహీత), శ్రీ పి.ఉమామహేశ్వర్రెడ్డి, (జాయింట్ రుణగ్రహీత), & శ్రీ పి.ఉమామహేశ్వర్రెడ్డి, వారిని బకాయి **రూ.3,15,405.95 (మూడు లక్షల పదహైదు వేల నాలుగు వందల ఐదు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరాబ్యాంక్, ఎం.ఆర్.పల్లి-2 శాఖ యొక్క అధీకృత అధికారి **21.12.2024** వ తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 03.06.2025న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా / భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. మరియు చట్టం ప్రకారం సదరు స్వాధీనతా నోటీసును **వార్త (తెలుగు) మరియు ది హాన్స్ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది: 10.06.2025** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది: 21.12.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **రూ.3,15,405.95 (మూడు లక్షల పదహైదు వేల నాలుగు వందల ఐదు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తమును చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం కల్పించడమైనది. ఒక వేళ మీరు చెల్లించుటలో విఫలమైన యెడల దిగువ వివరించి ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తును కొనుగోలు చేయు వారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారి నుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా (సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా. దినపత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదికి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కు కలిగి ఉంటారు, ఒక వేళ విఫలమైనచో, సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకునే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోవున్న ఏదైనా ఇతర న్యాయపరిధిలో బ్యాంకును ఏలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

స్థలం : తిరుపతి
తేది: : 03.07.2025

సం/- అధీకృత అధికారి,
కెనరా బ్యాంక్

# గూడూరు డివిజన్

## ట్రాన్స్‌కో ఏఇ మృతికి...ఎమ్మెల్యే సంతాపం



కోట, జులై 3 ప్రభాతవార్త: చిట్టమూరు మండల ట్రాన్స్‌కో ఏఇ పోలయ్య బుధవారం రాత్రి గుండె పోటుతో మృతిచెందారు. ఆ మేరకు కోట మండలం చెందోడు గ్రామంలో ఆయన భౌతికకాయాన్ని తీసు కొచ్చారు. గురువారం పోలయ్య భౌతికకాయానికి ఎమ్మెల్యే సునీల్‌కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. అక్కడి నుంచి మద్దాలి గ్రామానికి వెళ్లి చాపల అంకమ్మ ఉత్తరక్రియల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే వెంట కోట మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్, కొత్తపాలెం జలసంఘం అధ్యక్షుడు నెల్లూరు మోహన్‌రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

## పూరి గుడిసె దగ్ధం



వాకాడు, జూలై 3 ప్రభాతవార్త: వాకాడు దుగరాజపట్నం రోడ్డున, ఎస్సీ గురుకుల పాఠశాల సమీపాన రోడ్డు పక్కన ఉన్న నివాసిత పూరి గుడిసె గురువారం దగ్ధమైనది. గుడిసెపై విద్యుత్తు లైన్లల్లో విద్యుత్ ప్రవాహంలో సంభవించే మార్పులు వలన వచ్చే మంటలు పూరి గుడిసెపై పడి మంటలు వ్యాపించి గుడిసె కాలిందా, లేదా నివాసిత గుడిసెకు సమీపాన ఉన్న ఇటుక బట్టీల వల్ల అగ్ని ప్రమాదం సంభ వించిందో తెలియటం లేదు. ఏది ఏమైనా పూరి గుడిసె పూర్తిగా కలిపోవడంతో బాధితులు మురారి మురళి, వెంకటయ్య, రవిలు సర్వసం కోల్పోయారు. గృహంలో ఉన్న 25వేల రూపాయలు నగదు, విలువైన వస్తువులు, వంట సామాగ్రి, విద్యార్థుల సర్టిఫికెట్లు పూర్తిగా కాలిపోయాయని బాధితులు తెలిపారు.

## పేటలో విద్యుత్‌షాక్‌తో తెదేపా కార్యకర్త మృతి



నాయుడుపేట, జూలై 3 ప్రభాతవార్త; పట్టణంలోని మహలక్ష్మి నగర్‌లో విద్యుత్ షాక్‌తో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కందుకూరి మునిశ్వర్(45)గురువారం మృతి చెందారు. కూటమి ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి మహలక్ష్మినగర్‌లో షామియాన ఏర్పాటు చేస్తూ విద్యుత్ షాక్ కొట్టడంతో మునిశ్వర్ అక్కడ కక్కడే మృతిచెందారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకొన్న సూళ్ళూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ స్థానిక తెదేపా నాయకులతో కలిసి ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని మునిశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడుకి ప్రభుత్వం ద్వార అన్నివిధాల ఆదుకునే విధంగా కృషిచేస్తానని ఆమె తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీఎంపి నెలవల సుబ్రమణ్యం, తెదేపానాయకులు సన్నారెడ్డి చంద్రారెడ్డి,నానబాల సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## బల్లవోలులో సుపరిపాలన కార్యక్రమం

చిల్లకూరు, జూలై 3 ప్రభాతవార్త : గ్రామంలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే.. చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరే ప్రభుత్వం చేయలేదని ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. చిల్లకూరు మండలంలోని బల్లవోలు గ్రామంలో చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు స్దానిక నాయకులు దువ్వూరు వినయ్ కుమార్‌రెడ్డి, యశ్వంత్‌తో పాటు మరి కొంతమంది నాయకులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ కాలనీల్లో దువ్వూరు వినయ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన పర్యటించారు. 15 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్ళి ప్రజలకు వివరించారు. వచ్చే నెల 15వ తేదీ నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలవుతుందని పేర్కొన్నారు. చింత వ్వరలో ఐదు లక్షలతో సిసి రోడ్డు, 12 లక్షలతో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం కొత్తపాలెం గ్రామంలో పర్యటించడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, చెరుకూరు పద్మజ, ఒడూరు సత్యనారాయణరెడ్డి, పెనుబోలు జానకి, రామ్‌రెడ్డి, నాయకులు దువ్వూరు వినయ్ కుమార్‌రెడ్డి, పసల వెంకటేశ్వర్లు, కుమార్, సాయి బాబా, సీఐ కిషోర్‌బాబు, ఎస్ఐ సురేష్ బాబు, సిడిపిఓ మహాభూబి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దువ్వూరు రామచంద్రారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షురాలు చెరుకూరు ఆదెమ్మ, పేటేటి చంద్ర, నీళ్ల సుబ్రహ్మణ్యం, జమాల్ బాషా, మండల స్థాయి నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## ఆటో ఢీకొని స్కూటరిస్టుకు తీవ్రగాయాలు!

నాయుడుపేట, జూలై 3 ప్రభాతవార్త : మండలంలోని పుదూరు వద్ద ఆటో ఢీ కొని స్కూటరిస్టు తిరుమల తేజ తీవ్రంగా గాయపడ్డారు. చిట్టమూరు మండలం మల్లాం గ్రామానికి చెందిన తిరుమలతేజ మోటార్ సైకిల్‌పై నాయుడుపేటకు వచ్చి పనులు పూర్తి చేసుకొని తిరిగి స్వగ్రామమైన మల్లాంకు వెళుతుండగా మార్గమధ్యలో నాయుడుపేట మండలం పుదూరు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆటో ప్రమాదవశాత్తు మోటార్‌సైకిల్‌ను ఢీకొంది. దీంతో మోటార్‌సైకిల్‌పై వస్తున్న తిరుమలతేజ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి 108 సహాయంతో చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. నాయుడుపేట పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 403బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

నాయుడుపేట జూలై 3 ప్రభాతవార్త: మండలంలోని విన్నమాల క్రాస్‌రోడ్డు వద్ద 403బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా నెల్లూరుకు తరలిస్తున్నారని సమాచ్చారం రావడంతో నాయుడుపేట సిఐ బాబి తన సిబ్బందితో కలిసి గురువారం పట్టుకున్నారు.వాటి విలువ సుమారు మూడుఅక్షల వరకు ఉంటుందన్నారు. సూళ్ళూరుపేటకు చెందిన ఎపి16 టివై6865 నెంబరుగల లారీని,డ్రైవర్ గజేంద్రను అదుపులోనికి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలియజేశారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య!

పెళ్లకూరు, జూలై 3 ప్రభాతవార్త : మండలంలోని పునబాక పంచాయతీ తూర్పు కండ్రిగ గ్రామానికి చెందిన మహిళ అమాస దుర్గ (21) బుధవారం ఉదయం సమయంలో పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించింది. కొంత సమయానికి ఇది గమనించిన చుట్టుపక్కల వారు హుటాహుటిన శ్రీకాళహస్తిలోని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని సిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మరణించింది. పోలీసులు అందించిన సమాచారం మేరకు భర్త కొంతకాలంగా అనారోగ్యంతో మంచాన పడ్డాడు. దీంతో మన స్థాపానికి గురైన భార్య దుర్గ ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తల్లి వరలక్ష్మి గురువారం మధ్యాహ్నం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్ లో మృత దేహాన్ని పోస్ట్‌మార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

## మా ఇంటి స్థలాలను చూపించండి



దొరవారి సత్రం జులై 3 ప్రభాతవార్త: మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం శ్రీహరికోట పునరావాసులు ఆందోళన చేపట్టారు. 30 మంది బాధితులు తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. 1970 శ్రీహరికోట పునరావాసులకు అప్పటి అధికారులు దొరవారిసత్రం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 305 సుమారు 15ఎకరాలు ప్రభుత్వ భూమి ఇంటి పట్టాలకు కేటాయించారు. శ్రీహరికోట కాలనీవాసులు కొంతమంది ఆ పట్టాల్లో ఇంటి నిర్మించుకున్నారు. మరి కొందరు ఆర్థిక సోమత లేకపోవడంతో కంచిని నిర్మించుకున్నారు. అయితే కొద్దిరోజుల నుండి ప్రభుత్వం మాకు ఇచ్చిన ఆస్తులపై కొందరు చోటా నాయకులు దాడి చేస్తున్నారు అని తహశీల్దార్ ఎదుట వారు వారి గోడు వినిపించుకున్నారు. అదే విధంగా మా ఇంటి పట్టాలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మా పట్టాలను మాకు అందించాలని వారు కోరుతున్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



గూడూరు, జూలై 3 ప్రభాతవార్త: రెండవ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య, గూడూరు శాఖ వారి ఆధ్వర్యంలో ముంగమూరు సీతమ్మ బ్రాహ్మణ భవనంలో జూలై 6వ తేది ఉదయం 9గంటలకు సమాఖ్య అధ్యక్షులు ఆనిమెళ్ళ శివకుమార్ దంపతులు, నెల్లూరు వాస్తవ్యులు పండితోపన్యాసకులు, విశ్రాంత తెలుగు పండితులు బ్రహ్మశ్రీ ఆలూరు శిరోమణిశర్మ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సమాఖ్య సభ్యులు సమావేశమై బ్రాహ్మణ బంధువులు సత్య నారాయణస్వామి వ్రతంలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆనిమెళ్ళ శివకుమార్, కార్యదర్శి చిట్టమూరు శ్రీనివాసరావు, కోశాధికారి వి.లలితమ్మ, కడివేటి రామమూర్తి, పురుషోత్తమరావు, డి.బి.శ్రీనివాసరావు, వి.ఎల్.నరసింహం, ప్రకాశం తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విధులను బహిష్కరించి నిరసనచేస్తే చర్యలు

**-ఎస్మా అమలులో ఉందన్న టిటిడి**

తిరుమల,జూలై 3ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వెంకన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఇతోధిక సేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు విధులను బహిష్కరించి నిరసనకు దిగితే చర్యలు తప్పవని టిటిడి పేర్కొంది. కాంట్రాక్టు ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెలను సంబంధిత శాఖాధిపతులతో చర్చించి పరిష్కరించు కోవాలని కోరింది. న్యాయమైన కోర్కెలను తీర్చడానికి యాజమాన్యం సదా సిద్ధంగా ఉందని తెలిపింది. అత్యవసర విభాగాలైన పారిశుధ్యం, ఆరోగ్యం తదితర శాఖలలో కాంట్రాక్టు ఉద్యోగులు విశేషంగా సేలందిస్తున్నారని, భక్తులను ఇబ్బందులకు గురిచేసే చర్యలు తీసుకోవద్దని కోరింది. భక్తుల సేవలకు ఉద్యోగులు ఆటంకం కలిగించే చర్యలు నిషేధించే ఎస్మా చట్టం టిటిడిలో అమలులో ఉందని ,నిబంధనలను ఉద్యోగులు గుర్తుచేసుకోవాలని టిటిడి పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న దార్మికసంస్థలో విధులను బహిష్కరి ంచడం సరికాదని సూచించింది. రోగుల వైద్యసేవలను బహిష్క రించినా చర్యలు తప్పవని స్విమ్స్ తెలిపింది. స్విమ్స్‌లో కూడా ఎస్మా అమలులోఉందని, కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వడం చట్టవిరుద్ధమని స్విమ్స్‌డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వికుమార్ తెలిపారు.

## గూడలిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



కోట, జులై 3 ప్రభాతవార్త : మండలం గూడలి గ్రామం వద్ద స్వర్ణముఖి నదిలో హెచ్‌టి ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్వర్ణముఖి నది నుంచి 10 గ్రామాల ప్రజలకు పైపులైన్ల ద్వారా మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ అరవింద్ అధికారులతో మాట్లాడి వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా చేశారు. అయితే గురువారం సబ్ డివిజన్ ఏడీ చిన్నయ్య నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.

## సామన్యులపై కాదు... నాయకులపై కేసులు పెట్టండి



వాకాడు, జూలై 3 ప్రభాతవార్త : సామాన్యులపై కాకుండా, నాయకులుపై అక్రమ కేసులు పెట్టండి ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని మండల వైఎస్‌ఆర్సిపి నేతలు టిడిపి నేతలపై మండి పడ్డారు. గురువారం వాకాడులో నేదురుమల్లి హిమ కుమార్ రెడ్డి నివాసంలో వైఎస్‌ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ కొడవలూరు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని కూటమి నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నానని మీరు రాజకీయ వేధింపులు, కక్షలు చేయాలంటే నాయకులు పై చేయండి, సామాన్యులపై కాదని టిడిపి నేతలకు దామోదర్‌రెడ్డి హెచ్చరించారు. గత రెండు రోజుల క్రితం జడ్పిటిసి రామకృష్ణ, మరో నలుగురుపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు న్యాయమని ఎద్దేవ చేశారు. టిడిపి సంవత్సరం పరిపాలనలో టిడిపి నాయకులు అక్రమంగా దౌర్జన్యంగా గ్రావెల్, ఇసుక దందాలు చేయడం లేదా అని విమర్శించారు. ఈ సమావేశంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి, సుధాకర్ నాయుడు, రవిశేఖర్‌రెడ్డి, గూడూరు వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మండల ఏఓగా శివకుమార్ బాధ్యతలు

కోట, జులై 3 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పి.శివకుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ గత కొంతకాలం నుంచి ఏఓ పోస్టు ఖాళీగా ఉంది. ఈ క్రమంలో శివకుమార్‌ను ఏఓగా నియమించారు.

## హెచ్డి డ్రోన్ కెమెరాలతో నిఘా!



రేణిగుంట జూలై 3 ప్రభాతవార్త : తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు సూచనలతో అర్బన్ సీఐ జయచంద్ర పర్యవేక్షణలో అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు డ్రోన్ కెమెరాలతో నిఘా పెంచారు. సంఘవిద్రోహులు, ఆటంకవాదులు, ఆకతాయిలో గుండెల్లో దడ మొదలైంది. రేణిగుంట శ్రీవారి ముఖద్వారం కావడంతో రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులు, మొదలు ఎంతోమంది వీఐపీలు, వ్యాపార పరిశ్రమ దిగ్గజాలు రేణిగుంట రైల్వే స్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయాల్లో దిగి రేణిగుంట మీదుగా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టంగా చేసే విధంగా పోలీసులు అడుగులు వేస్తున్నారు. మంగళవారం రాత్రి ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. రాత్రి చీకట్లో కూడా షూట్ చేయగల అత్యంత శక్తివంతమైన హెచ్డి కెమెరాలతో డ్రోన్లు పనిచేస్తాయి. ఆకతాయిల ఆట కట్టించడానికి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం, గంజాయి తదితర మత్తు పదార్థాలు సేవించకుండా చేయడానికి, అర్ధరాత్రి నడిరోడ్లు, పట్టణ గ్రామ శివారులలో ద్విచక్ర వాహనాలపై కేకులు పెట్టి కటింగ్ చేస్తూ బర్తడే సెలబ్రేషన్ల పేరుతో జనానికి నిద్రలేకుండా ఇబ్బంది కలగకుండా చేయడానికి, దోపిడీలు, ఇంటి దొంగతనాలు జరక్కుండా డ్రోన్ల పర్యవేక్షణ ఉంటుందని అర్బన్ ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్సైతో పాటు స్థానిక , స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు. బుధవారం తారక రామా నగర్ లో డోన్లు పహారా కాశాయి. గురువారం కూడా పోలీసులు ఏమాత్రం విశ్రాంతి ఇవ్వకుండా డ్రోన్లకు పని పెడుతున్నారు.

## సక్సెస్ ఫుల్‌గా సూపర్ సిక్స్ పథకాలు : ఎమ్మెల్యే



వెంకటగిరి, జూన్ 3 ప్రభాతవార్త : సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సక్సెస్ ఫుల్‌గా అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం ఒకటో వార్డు బంగారు పేటలో ఎమ్మెల్యే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నిటిని ప్రభుత్వం నెరవేర్చినట్లు చెప్పారు. ఆగస్టు నెల 15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం కల్పిస్తుంది అని చెప్పారు. గత ప్రభుత్వం పేదలను మోసం చేసిందని విమర్శించారు. రేషన్ షాపులకు నాణ్యమైన బియ్యాన్ని ఈ ప్రభుత్వం ఇస్తుండగా గత ప్రభుత్వం పురుగుల బియ్యాన్ని ఇచ్చిందని విమర్శించారు. బంగారు పేటలో స్థానికులు చెప్పిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, సిఐ ఏవి రమణ, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయకులు శ్రీనివాసులు, నరసింహులు, రవి, ఆర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాకాడు సచివాలం తనిఖీ



వాకాడు, జూలై 3 ప్రభాతవార్త: మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు వాకాడు 2 సచివాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది యొక్క రిజిస్టర్లు మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు. ఆధార్ సర్వీసులు పునః ప్రారంభించిన తర్వాత వాకాడు 2 సచివాలయంలో ఈ ఆధార్ సర్వీసుల సదుపాయం ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయడంపై మండల ప్రజానీకానికి అవగాహన కల్పించాల్సి ఒదిగా, వీలైనంత వరకు ఎక్కువ సర్వీసులు చేయాల్సి ందిగా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ప్రతి రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, వ్యక్తిగత పనుల నిమిత్తం సచివాలయాన్ని విడిచి వెళ్లాల్సిన పరిస్థితిని వచ్చినప్పుడు మూమెంట్ రిజిస్టర్లో తప్పనిసరిగా నమోదు చేసి సంబంధిత అధికారికి తెలియజేయాలని సిబ్బందికి తెలపారు.

## సప్పరంలో దర్శనమిచ్చిన ద్రౌపదీ దేవి



శ్రీకాళహస్తి,జూలై 3 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అర్జునుడు, శ్రీకృష్ణుడు, ద్రౌపదీ అమ్మవారు పట్టణ ప్రజలకు దర్శనమిచ్చారు. రాత్రి ఉత్సవంలో ద్రౌపదీ అమ్మవారిని కురులు విరబోసుకొని అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. మహాభారత పఠనంలోని ద్రౌపదీ వస్త్రాపహరణ ఘట్టాన్ని పఠించారు. ఉదయం పట్టణంలోని ఊరేగింపు నిర్వహించిన తరువాత భారత పఠనం నిర్వహించారు. ఉభయదారులు జూలుగంటి హరినాథ్‌బాబు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జూలుగంటి గోపి, గాజుల సుదర్శనం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ సాయిప్రసాద్,సంధ్యల కుటుంబ సభ్యులు హాజరు కాగా కార్యక్రమాల్ని నిర్వహించారు. రాత్రి ఆలయంలో వస్త్రాపహరణ అనంతరం అమ్మవారిని పట్టణంలో ఊరేగింపుకు ఆలయ పూజారులు దయానందం, పురుషోత్తంలు పూజలు నిర్వహించారు. ఉత్సవాలను లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌లు పర్యవేక్షిస్తు న్నారు. అమ్మవారితో పాటు అర్చకులు పురుషోత్తం, తులసి హాజరయ్యారు.

## సంపద కేంద్రాలు ఉపయోగపడతాయి : ఎంపీడీవో



బాలాయపల్లి, జూలై 3 ప్రభాతవార్త : చెత్త నుండి సంపద కేంద్రాలు పంచాయతీల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపీడీవో డీజే వినీల్ కుమార్ తెలిపారు. మండలంలోని నిడిగల్లు, సిద్ధగుంట, గొట్టిగాడు, మిగిలాం గ్రామాల్లో చెత్త నుండి సంపద కేంద్రాలను ఎంపీడీవోతో కలిసి డిప్యూటీ ఎంపీడీవో మోహన్ రాజు, పంచాయతీ కార్యదర్శి లీలావతి పరిశీలించారు. చెత్త నుండి సంపద కేంద్రాల్లో వర్మి కంపోస్ట్ ఎరువు తయారు చేసే విక్రయించడం ద్వారా ఆదాయం వస్తుందని తెలిపారు. చెత్తాచెదారాన్ని వీధిలో వేయకుండా పంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు వారికి అందించాలని సూచించారు. సచివాలయాన్ని ఆయన ఆకస్మిక దానికి చేశారు.

## ఆర్టీసి డిపో మేనేజ్మెంట్ వైఖరి మానుకోవాలి



వాకాడు, జూలై 3 ప్రభాతవార్త: ఆర్టీసి డిపో మేనేజ్మెంట్ మొండి వైఖరి మానుకోవాలని డిపో యూని యన్ నాయకులు డిమాండ్ చేసారు. గురువారం డిపో ఆవరణంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనేజ్మెంట్ డ్రైవర్‌లకు బిఎస్6 బండ్లకు ఎటువంటి ట్రైనింగ్ ఇవ్వకుండానే ఆయిల్ ఆర తేవాలనే వేధింపులను వెంటనే మానుకోవాలన్నారు. అనారోగ్యాలు డైరెక్టింగ్ లెటర్ కోసం వచ్చిన ఉద్యోగులకు డైరెక్టింగ్ లెటర్‌ను వెంటనే ఇవ్వాలన్నారు. 281 బుక్కింగ్ ఏడిసి లీవులు కోసం వచ్చిన ఉద్యోగులతో మాట్లాడే విధానాన్ని వెంటనే మార్చుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరి చంద్రయ్య, డిపో ప్రెసిడెంట్ సంపత్, జాయింట్ సెక్రటరీ పోలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, ప్రచార కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడి రాకతో ప్రజలకు ఉపశమనం

కోట, మే 21 ప్రభాతవార్త: వేసవి ప్రారంభమైనప్పటి నుంచి వేడి, ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు వరుణుడు ఉపశమనం కలిగించాడు. మార్చి ప్రారంభం ఎండలు మండిపోవడం, దానికి తేమ తోడు కావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. గత కొద్దిరోజులుగా ఆకాశం మేఘావృతమై అడపదడప వర్షాలు కురుస్తున్నాయి. గురువారం రాత్రి మండలంలో గంట పాటు జోరు వర్షం కురవడంతో మండలంలో చల్లటి వాతావరణం నెలకొంది. దీంతో ప్రజలకు ఉపశమనం కలగడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా రైతులు కూడా తమ పొలాలను దుక్కులు దున్నుకునేందుకు సిద్ధమవుతున్నారు.

## చేనేత శిక్షణ ప్రవేశాలకు దరఖాస్తులు

వెంకటగిరి, జూలై 3 ప్రభాతవార్త : భారతీయ చేనేత శిక్షణ సంస్థలు పదో తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్నట్లు ఓఎస్‌డి గిరిధర్ తెలిపారు. పదో తరగతిలో వచ్చిన మార్కులు ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని తెలిపారు .ఇంటర్మీడియట్ ఐటి రెండు సంవత్సరాలు పాస్ అయిన వారు నేరుగా రెండవ సంవత్సరంలో చేరవచ్చు నని తెలిపారు. 2500 రూపాయలు కూడా ఇస్తున్నట్లు తెలిపారు.

## CHANGE OF NAME

I, **P.JABEEN** w/o AYUB KHAN (Old Name), R/at D.No.8-127-A, Kaikala Street, Kothapet, Srikalahasthi, Tirupati Dist.A.P-517 644. I have changed my name to **PATAN JABEEN** W/o PATAN AYUB KHAN (New Name).

I, **PATHAN AYUB KHAN** ,S/o AZEES KHAN PATHAN (Old Name), R/at D.No.8-127-A, Kaikala Street, Kothapet, Srikala hasthi, Tirupati Dist.A.P-517 644. I have changed my name to **PATAN AYUB KHAN** S/o P.AZEEZ KHAN (New Name).

## ప్రజల్లో చెడ్డపేరుంటే నమస్కరించి పక్కన పెడతా!

**- పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా ఇదే ఫార్ములా.. తెదేపాకు బ్రాండ్ కార్యకర్తలే**

**- పార్టీకై పనిచేసేవారికే ప్రాధాన్యత.. చేసిన మంచి ప్రజల్లో తీసుకెళ్లండి**

**- సిఎం చంద్రబాబునాయుడు**

కుప్పం, జూలై 3 ప్రభాతవార్త : ప్రజల్లో చెడ్డపేరు ఉంటే పార్టీ పరంగా వారు ఎవరైనా నమస్కరించి పక్కన పెడతానని ఇది కుప్పంలోనే కాక రాష్ట్ర వ్యాప్తంగా ఫార్ములా అని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. గురువారం తన నివాసం వద్ద కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రస ంగించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. పార్టీకి బ్రాండ్ కార్యకర్తలేనన్నారు. నేతలు అటు, ఇటు మారుతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారన్నారు. పార్టీపరంగా పనిచేసే వారికి తాను ప్రాధాన్యత ఇస్తానని తన పక్కన చోటు ఉంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజలకు డబుల్ సంక్షేమాన్ని అందిస్తున్నామని ఫలితాలు కూడా డబుల్‌గానే ఉండాలనే దిశగా పార్టీ కేడర్ పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు మంచి జరిగితే తెదేపా కార్యకర్తలే గుర్తుకు రావాలని అలా పనిచేయాలన్నారు. తెదేపా కుటుంబ సభ్యులకు సమాజంలో మంచిపేరు శాశ్వతంగా ఉండాలన్నారు. తెలుగుదేశం పార్టీది పెద్ద సైన్యం అన్నారు. ఎవరి పరిధిలో వారు పనిచేస్తే అద్భుతాలు సాధించగలమన్నారు. రానున్న నెలరోజుల్లో వందశాతం ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. ప్రజల సానుకూలత 5-6శాతం పెరగాలన్నారు. త్వరలోనే పార్టీ పరంగా నాయకత్వ లక్షణాలపై శిక్షణ కార్యక్రమాలు చేపడ్తామన్నారు.

**చేసిన పని చెప్పుకోవడం చాలా ముఖ్యం :**

పనులు చేయడం ఎంత ముఖ్యమో చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యమని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాయన్నారు. తాను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పనిచేస్తున్నానన్నారు. తాను మొదటిసారి కుప్పానికి వచ్చినప్పటికంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చిందన్నారు. బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ అని చెప్పామని పార్టీ శ్రేణులు కూడా హామీలిచ్చిన విధంగా పనిచేస్తున్నామని ప్రజలకు వివరించాలన్నారు. గత పాలకులు అరాచకాలు చేసి 11కు పడిపోయారన్నారు.గత ప్రభుత్వం పెన్షన్లలో కోత పెడితే తాము అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాల న్నారు. కుప్పానికి ఎయిర్‌పోర్టు వస్తుందని అభివృద్ధిని ఎవరూ అడ్డుకోరాదన్నారు. అభివృద్ధికి కుప్పం ప్రజల సహకారం కావాలన్నారు. కుప్పంలో వందశాతం సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుచేయిస్తామన్నారు. హంద్రీ-నీవా నీళ్ల వస్తాయన్నారు. కుప్పంలో అన్నీ ఎలక్ట్రిక్, ఎసి బస్సులే ఉండేలా చూస్తామన్నారు. సమావేశంలో ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద రావు, ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బిఆర్.సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రాష్ట్ర నేత గోపీనాథ్, పరిశీలకుడు ఖాదర్‌బాషా, పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, విశ్వనాథనాయుడు, ప్రేమ్‌కుమార్, బాబు, ఆనందరెడ్డి, నాలుగు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## అందరికీ మంచి జరగాలి

## -బర్డ్ డైరెక్టర్ డాక్టర్ జగదీశ్

తిరుమల,జూలై 3ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం సంతృప్తిగా చేసుకున్నామని, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని బర్డ్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ గూడూరు జగదీశ్ తెలిపారు.గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన కుటుంబంతో కలసి స్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


### స్వయంభు శ్రీకాణిపాక వరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానము

కాణిపాకం(గ్రామం)- ఐరాల మండలము, చిత్తూరు జిల్లా, (ఆం.ప్ర)

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

ఆర్.సి.నెం.జె1/2064/2025, తేది:28-06-2025

శ్రీస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు-2025 సందర్భంగా దేవస్థానమునకు అవసర మైన ఈక్రింది తెలిపిన ఐటములకు "ఇ-ప్రొక్యూర్‌మెంట్" ద్వారా టెండర్లను పిలువ బడుచున్నది. 1) ఫోటోలు వీడియోలు తీయుట, మరియు యల్.ఇ.డి టి.విలు ఏర్పాటు చేయుట. 2) బ్రహ్మోత్సవము సందర్భంగా దేవస్థానం వారు చూచించబడు ప్రదేశము లలో గోడ పత్రికలు (వాల్‌పోస్టర్సు) అంటించుట (టెండరుదారుడు వాహనమును ఏర్పాటు చేసుకుని అవసరమైన డీజిల్. పనివారలు, డ్రైవర్ బత్తాలు, టోల్‌గేటు రుసుములు, లేబర్ చార్జీలు, గమ్ము, బకెటు వగైరాలు స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొనవలెను), మరియు 3), యాగశాలకు పూజా సామాగ్రి సరఫరా చేయుట.

| | | |
|---|---|---|
| 1. బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొను ప్రారంభ తేది | :04-07-2025 | 1.00PM |
| 2. బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుట చివరితేది | :14-07-2025 | 1.00PM |
| 3. బిడ్ డాక్యుమెంటు సమర్పించుటకు చివరి తేది | :14-07-2025 | 3.00PM |
| 4. టెక్నికల్ బిడ్ తెరుచు తేది | :14-07-2025 | 4.00PM |
| 5. ప్రైస్ బిడ్ తెరుచు తేది | :15-07-2025 | 4.00PM |

ఇతర వివరములు బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ కొరకు http://tender. apeprocurement.gov.inలో apendowments marketing నందు చూడగలరు, ఇతర వివరములకు ఫోన్ నెం: 8019420804,9440836763 ద్వారా తెలుసుకొనగలరు.

సం/- కె.పెంచల కిషోర్

కార్యనిర్వాహణాధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్